


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 10-02-2023 సంపుటి : 04 సంచిక : 147 పేజీలు : 4 వెల : రూ 3-00


## వారి ప్రవర్తన బాధాకరం.. విపక్షాలు విసిరే బురదలోనూ 'కమలం' వికసిస్తుంది: మోదీ



దిల్లీ: తమ ప్రభుత్వంపై విపక్షాలు ఎంతగా బురదచల్లినా 'కమలం' మరింతగా వికసిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.అదానీ వ్యవహారంపై రాజ్యసభలో విపక్ష పార్టీల ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేస్తూ తన ప్రసంగానికి అడ్డు తగలడంపై ప్రధాని తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. కొందరు ఎంపీల భాష, ప్రవర్తిస్తున్న తీరు, చేస్తోన్న వ్యాఖ్యలు బాధాకరమన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన ప్రధాని.. గత కాంగ్రెస్ పాలనను ఎండగడుతూనే విపక్షాల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "విపక్షాల తీరు చూస్తుంటే బాధేస్తోంది. ఇలాంటి ముఖ్యమైన సభలో నినాదాలు చేయడం దురదృష్టకరం. ప్రజా సమస్యలపై చర్చించాలన్న ఆలోచన వారికి లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన కీలక సభలో ఇలా ప్రవర్తిస్తారా? మీరు విసిరే బురదలో కూడా 'కమలం' (భాజపా ఎన్నికల గుర్తు) వికసిస్తుంది. యూపీఏ ప్రభుత్వం ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదు. దేశ ప్రగతిని నాశనం చేసింది. చిన్న చిన్న దేశాలు పురోగమిస్తున్న సమయంలో ఆరు దశాబ్దాల కాలాన్ని మన దేశం కోల్పోయింది. పరిష్కారం చూపేవాళ్లను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. ఎంత అడ్డుకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో మేం ఏమాత్రం వెనకడుగు వేయం. మా విధానాలతో దేశంలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపగలుగుతున్నాం" అని ప్రధాని అన్నారు."గత మూడు నాలుగేళ్లలోనే 11 కోట్ల ఇళ్లకు తాగునీరు అందించాం. 2014కు ముందు ఆ సంఖ్య కేవలం 3 కోట్లుగా మాత్రమే ఉండేది. 2014 వరకు దేశంలో సగం మందికి పైగా ప్రజలకు బ్యాంకింగ్ సదుపాయమే లేదు. గత తొమ్మిదేళ్లలో 48 కోట్ల ఖాతాలు తెరిపించాం. గత కొన్నేళ్లుగా మేం జన్ ధన్ ఆధార్ మొబైల్ ట్రినిటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకు రూ.24లక్షల కోట్లు పంపిణీ చేశాం. ఆజాదీ కా అమృత్ కాల్ సమయంలో అందరికీ ప్రభుత్వ పథకాలతో ప్రయోజనం కలిగేలా ప్రజల సంతృప్త స్థాయిలను అందుకొనేలా పనిచేస్తున్నాం. ఇదే నిజమైన సెక్యులరిజం. మేం సామాన్యుడి ముందుకు పథకాలు తీసుకెళ్లాం. 18వేలకు పైగా గిరిజన గ్రామాల్లో విద్యుత్తు వెలుగులు నింపాం. దేశ ప్రజల విశ్వాసం గెలుచుకున్నాం. మారుమూల పల్లెలను అభివృద్ధి చేశాం. కాంగ్రెస్ గత 4 దశాబ్దాలకు పైగా 'గరీబీ హఠావో' నినాదంతోనే కాలం వెళ్లదీసింది. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలకూ మేం సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం" అన్నారు."దేశం మా వెంటే ఉంది. దేశ ప్రజలు మమ్మల్నే విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నారు. వారిని ఎప్పటికప్పుడు శిక్షిస్తున్నారు. గిరిజనుల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో గతంలో పనిచేసి ఉండి ఉంటే.. ఇప్పుడు వారి కోసం మేం ఇంత కష్టపడాల్సిన అవసరం ఉండేది కాదు. కాంగ్రెస్ పార్టీ ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలన్నీ ఓటు బ్యాంకు రాజకీయాలపైనే ఆధారపడి ఉంటాయి" అని ప్రధాని విరుచుకుపడ్డారు.ఆదివాసీల కోసం తొలిసారిగా ఐదు రెట్లు నిధులు ఖర్చుచేశాం. వారికోసం ఈ బడ్జెట్‌లో రూ.1.20లక్షల కోట్లు కేటాయించాం. నిర్ణయాలు తీసుకోవడంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాం.. అంతేకాకుండా వారి సాధికారత కోసం మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఏదో గాలివాటంలా కాకుండా.. మేం కష్టపడి పనిచేసి శాస్త్ర సాంకేతికత ద్వారా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నాం. కొవిడ్ కష్టకాలంలో టీకాలు అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలపైనా కొందరు నేతలు దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేశారు. మన శాస్త్రవేత్తలు రూపొందించిన టీకాలే 150 దేశాల ప్రజలను కాపాడాయి. ప్రతిపక్షాలు సైన్స్‌కు, టెక్నాలజీకి వ్యతిరేకం.. దేశం గురించి వారికేం బాధలేదు.. ఎప్పుడూ రాజకీయాలే చేస్తారు. ప్రభుత్వం విధానాలను సవరించడం ద్వారా డ్రోన్ల వాడకం సామాన్యులకు ప్రయోజనం చేకూరుస్తోంది. విపక్షాలు అర్ధసత్యాలతో కొత్త కథలు సృష్టించడం ద్వారా అసత్యాలను వ్యాప్తి చేస్తున్నాయి. రక్షణ రంగంలో భారత్ ఎగుమతులు ప్రస్తుతం రూ.లక్ష కోట్లకు పైనే ఉన్నాయి. దేశం ఆత్మనిర్భరత సాధించే దిశగా ఈ విభాగంలో కొత్త కంపెనీలు ప్రవేశిస్తున్నాయి" అని ప్రధాని అన్నారు."కాంగ్రెస్ పాలకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేశారు. ఇందిరా గాంధీ 50 సార్లకు పైగా ఆర్టికల్ 356ను ప్రయోగించి ప్రభుత్వాలను పడగొట్టారు. ఎన్టీఆర్ చికిత్స కోసం అమెరికా వెళ్తే ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఎంజీఆర్ వంటి దిగ్గజాల ప్రభుత్వాలను కాంగ్రెస్ అక్రమంగా పడగొట్టింది. కాంగ్రెస్ పాలకులు 600లకు పైగా పథకాలకు గాంధీ, నెహ్రూ పేర్లు పెట్టారు (ఓ పత్రిక కథనాన్ని ఉటంకిస్తూ..). గాంధీ పేరు ఉన్న నేతలు తమ ఇంటి పేరులో నెహ్రూ ఎందుకు పెట్టుకోలేదు?" అని మోదీ ప్రశ్నించారు.మరోవైపు, విపక్ష సభ్యుల ఆందోళనతో రాజ్యసభలో గందరగోళం నెలకొంది. వెల్‌లోకి దూసుకొచ్చిన పలువురు ఎంపీలు నిరసన తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ గ్రూప్ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) వేయాలని, దర్యాప్తు జరిపించాలంటూ నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## జగనన్న గోరుముద్ద మెనూలో మరో న్యూట్రియెంట్ 'రాగిజావ'



అమరావతి: జగనన్న గోరుముద్దలో మరో న్యూట్రియెంట్ రాగిజావ చేరింది. మధ్యాహ్న భోజన పథకంలో మార్చి 2 నుంచి రాగిజావ ఇవ్వనున్నారు.పిల్లలకు ఐరన్, కాల్షియం లోపాలు లేకుండా నివారించడానికి రాగిజావను చేరుస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి ఛారిటబుల్ ట్రస్టు భాగస్వామ్యం కానుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో విద్యాశాఖ అధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టు ప్రతినిధులు ఎంఓయూ చేసుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా..

### షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల(కు నగారా మోగింది. త్వరలో ఖాళీ కానున్న స్థానాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) (ఇఅఎ) షెడ్యూల్ విడుదల చేసింది.ఏపీ, తెలంగాణలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు, స్థానిక సంస్థల్లో ఖాళీ అవనున్న స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో 3 పట్టభద్రులు, 2 ఉపాధ్యాయ, 8 స్థానిక సంస్థల స్థానాలు (మొత్తం 13), తెలంగాణలో ఒక్కో ఉపాధ్యాయ, స్థానిక సంస్థల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఎన్నికలు జరగనున్న స్థానాలివే..




ఏపీలోని ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం పట్టభద్రుల స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీనితో పాటు ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు ఉపాధ్యాయ స్థానాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు, కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలోని హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ స్థానంతో పాటు హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానంలో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది.

ముఖ్యమైన తేదీలు..

నోటిఫికేషన్- ఫిబ్రవరి 16 నామినేషన్లకు చివరి తేదీ- ఫిబ్రవరి 23నామినేషన్ల పరిశీలన- ఫిబ్రవరి 24నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ- ఫిబ్రవరి 27ఎన్నికల పోలింగ్ -మార్చి 13ఓట్ల లెక్కింపు- మార్చి 16

## లోకేష్ పాదయాత్రలో ఉద్రిక్తత

నెల్లూరు టీడీపీ యువనేత నారా లోకేశ్ పాదయాత్రలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జీడీ నెల్లూరు నియోజకవర్గం సంసిరెడ్డిపల్లిలో ఆయన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. స్టూల్ పైకి ఎక్కి లోకేశ్ మాట్లాడుతుండగా... ఆ స్టూల్ ను పోలీసులు లాగేసే ప్రయత్నం చేశారు. మైక్ తీసుకొస్తున్న బాషా అనే కార్యకర్త నుంచి మైక్ ను లాక్కున్నారు. దీంతో పోలీసులపై లోకేశ్, టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. స్టూల్ మీదే నిలబడి లోకేశ్ నిరసన వ్యక్తం చేశారు.



భారత రాజ్యాంగం పుస్తకాన్ని చూపిస్తూ పోలీసులపై లోకేశ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పోలీసులు లోకేశ్ పై మరో క్రిమినల్ కేసు నమోదు చేసారు. చిత్తూరు నర్సింగరాయపేట పీఎస్ లో కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్లు 188, 341, 290 రెడ్ విత్ 34 కింద కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా సమావేశాన్ని నిర్వహించారని, పాదయాత్రకు ఇచ్చిన అనుమతులను ఉల్లంఘించారని కేసు నమోదు చేశారు. లోకేశ్, ఇతర నేతలపై పోలీసు అధికారులే ఫిర్యాదు చేయడం గమనార్హం. పాదయాత్ర ప్రారంభమైన తర్వాత చిత్తూరు జిల్లాలో నారా లోకేశ్ పై కేసు నమోదు కావడం ఇది ఐదోసారి. లోకేశ్ తో పాటు పులివర్తి నాని, అమరనాథ రెడ్డి, దొరబాబు, చంద్రదండు ప్రకాశ్ లపై కేసులు నమోదు చేశారు.

## బీచ్ శాండ్ మైనింగ్లో అక్రమాలను ఎలా నిరోధిస్తారు?

### రాజ్యసభలో మంత్రికి శ్రీ విజయసాయి రెడ్డి ప్రశ్న



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 అరుదైన ఖనిజాలు, మూలకాలు లభించే బీచ్ శాండ్ మైనింగ్లో ప్రైవేట్ సంస్థలు పాల్గొనేలా అనుమతిస్తున్న కేంద్ర ప్రభుత్వం అందులో అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటోంది అని గురువారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అనుబంధ ప్రశ్న వేశారు. దీనికి పీఎంవో సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ జవాబిస్తూ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్న సరైనదేనని అన్నారు. గడచిన ఏడెనిమిదేళ్ళలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే బీచ్ శాండ్ మైనింగ్లో అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలలో ఎలాంటి మెరుగుదల కనిపిస్తోందో స్పష్టమవుతుందని అన్నారు. గ్రానైట్ తవ్వకాల కోసం లైసెన్సు పొందిన ప్రైవేట్ సంస్థలు అణు రియాక్టర్లలో వినియోగించే థోరియం తయారీకి అవసరమైన మొనజైట్ వంటి నిక్షేపాలను భారీగా స్మగ్లింగ్ చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరుదైన ఖనిజాలు, మూలకాల స్మగ్లింగ్ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి చెప్పారు. మైనింగ్ చేస్తున్న ఖనిజ నిక్షేపాలలో వాటి వివిధ ఆకృతులను నిర్ధారించేందుకు శాటిలైట్ ఇమేజింగ్ను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. అరుదైన ఖనిజ నిక్షేపాల మైనింగ్లో పాల్గొంటున్నది ప్రైవేట్ సంస్థా లేక ప్రభుత్వ రంగ సంస్థా అన్న దానితో నిమిత్తం లేకుండా స్మగ్లింగ్ను నిరోధించేందుకు చేపడుతున్న చర్యలలో తోడ్పడవలసిందిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని పదేపదే కోరుతున్నామని అన్నారు.

## జేఈఈ తొలివిడతలో ఎస్సీ గురుకుల విద్యార్థుల ప్రతిభ


### 189 లో 151 మంది జేఈఈ అడ్వాన్స్ కు ఎంపిక

### 93 మందికి నేరుగా ఎన్ఐటీల్లో సీట్లు లభించే అవకాశం

### మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి

అమరావతి, ఫిబ్రవరి 9 జేఈఈ తొలివిడత పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అద్భుతమైన ఫలితాలను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఈ పరీక్షలు రాసిన 189 మంది విద్యార్థుల్లో 151 మంది జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంతో పాటుగా 93 మంది విద్యార్థులు ప్రస్తుతం సాధించిన ఫలితాలతోనే ఎన్ఐటీలలో సీట్లు పొందే అవకాశాన్ని దక్కించుకున్నారని వివరించారు.ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని చిన్నటేకూరు (కర్నూలు జిల్లా), అడవి తక్కెళ్లపాడు (గుంటూరు జిల్లా), ఈడ్పుగల్లు (కృష్ణా జిల్లా)లలో జేఈఈ, నీట్ శిక్షణా కేంద్రాలు ఉండగా ఈ కేంద్రాల నుంచి ఈసారి మొత్తం 189 మంది విద్యార్థులు జేఈఈ పరీక్షలు రాసారని నాగార్జున గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులలో 151 మంది జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు అర్హతను సాధించారని చెప్పారు. జేఈఈ తొలి విడత పరీక్షల్లో అరేక మంది ఎస్సీ విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 99.05 పర్సంటైల్ వరకూ మార్కులను సాధించారని చెప్పారు. అన్ని సబ్జెక్టుల్లోనూ ఓవరాల్ గా చిన్నటేకూరు శిక్షణా కేంద్రానికి చెందిన వరదా పవన్ కుమార్ 96.61, మల్లెపోగు అవన్ కుమార్ 95.49, రవణ కిరణ్ కుమార్ 95.39 పర్సంటైల్ ను సాధించగా, ఈడ్పుగల్లుకు చెందిన జి.మనోజ్ఞ 95.60, అడవి తక్కెళ్లపాడుకు చెందిన అజయ్ భార్గవ్ 93.63 పర్సంటైల్స్ సాధించి ఎస్సీ గురుకులాల్లో టాపర్స్ గా నిలిచారని వివరించారు. ఎన్ఐటీ లలో సీట్లు సాధించడానికి అంచనా వేస్తున్న కటాఫ్ మార్కుల ప్రకారంగా తమ గురుకులాల నుంచి జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించిన 151 మంది విద్యార్థులలో 93 మంది ప్రస్తుతం సాధించిన మార్కులతోనే సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. అయితే అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులలో కొందరు కొన్ని సబ్జెక్టుల్లోనే అత్యధిక మార్కులు సాధించగలాగారని, మరి కొన్ని సబ్జెక్టుల్లో వివిధ కారణాలతో మార్కులు తగ్గాయని కూడా తాము గుర్తించినట్లు నాగార్జున వెల్లడించారు. ఈ విద్యార్థులు అందరూ రాసే జేఈఈ మలి విడత పరీక్షల్లో వారి లోపాలు సరిదిద్దుకొనేలా శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ విద్యార్థులందరూ ఎస్సీ రిజర్వేషన్ విభాగం నుంచి కాకుండా తమ ప్రతిభతో జనరల్ కేటగిరీలోనే సీట్లు పొందే అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. గతంలో తమ విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఫలితాల కంటే ఈసారి ఫలితాలు మరింత మెరుగ్గా వచ్చాయని అభిప్రాయపడ్డారు. జేఈఈ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, ఉత్తమ ఫలితాలను రాబట్టిన గురుకుల అధికారులు, అధ్యాపకులను ఈ సందర్భంగా మంత్రి నాగార్జున అభినందించారు.

## జగన్‌ను చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది: చంద్రబాబు



అమరావతి: సీఎం జగన్ ఆ పార్టీ నేతల తీరు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు.మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి రెండుకళ్లు లాంటి అమరావతి, పోలవరంను దెబ్బతీశారని మండిపడ్డారు. "రాష్ట్ర రాజధానిపై నిన్న కేంద్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసింది. శివరామకృష్ణ కమిటీ నివేదికను కేంద్రం సుప్రీంకోర్టులో ప్రస్తావించింది. శివరామకృష్ణ కమిటీ నివేదికను రాష్ట్రానికి పంపామని, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని కేంద్రం తెలిపింది. ఆ నిర్ణయాన్ని తాము ఆమోదించామని కేంద్రం చెప్పింది. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం తమను సంప్రదించకుండానే 3 రాజధానుల చట్టం తెచ్చిందని కేంద్రం అఫిడవిట్‌లో స్పష్టంగా తెలిపింది. వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు సమాధానంగానే కేంద్రం ఈ విషయాలు చెప్పింది.అధికారంలోకి రాకముందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకుని జగన్ ఏం చెప్పారు. అమరావతే రాజధానిగా ఉంటుంది. అమరావతిని తెలుగుదేశం పార్టీ కంటే మిన్నగా అభివృద్ధి చేస్తామని చెప్పారా? లేదా? ప్రజా జీవితం అంటే మీ దృష్టిలో చులకనైపోయింది. మీ తీరు చూస్తూ ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది. ఓట్ల కోసం ఎన్నో అబద్ధాలు చెప్పారు. చట్టానికి ఎన్ని తూట్లు పెట్టాలో అన్ని పెట్టి మీ ఇష్ట ప్రకారం చేశారు. అధికారం లేదని తెలిసినా? రాజధానిపై చట్టం చేసే హక్కు శాసనసభకు లేదా? అని మాట్లాడారు. రాజధానిపై చట్టం చేయడానికి వీల్లేదని హైకోర్టు కూడా స్పష్టం చేసింది. ఏపీ పునర్విభజన చట్టం పార్లమెంట్ చేసింది. అందులో రాజధాని ఏ విధంగా చేయాలో స్పష్టంగా పేర్కొన్నారు. దాని ప్రకారం అమరావతి రాజధాని వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వానికి రాజధాని చట్టం చేసే హక్కులేదని న్యాయస్థానం చెప్పింది. దాన్ని వక్రీకరించి.. శాసనసభకు చట్టాలు చేసే అధికారం లేదా? అని ఇష్టానుసారం మాట్లాడారు. విభజన చట్టం సెక్షన్5లో రాజధానిపై స్పష్టంగా ఉన్నా 3 రాజధానులపై శాసనసభలో బిల్లు పాస్ చేశారు. కౌన్సిల్‌లో నానా దుర్భాషలాడారు. 3 రాజధానుల బిల్లును కౌన్సిల్ సెలెక్ట్ కమిటీకి పంపిస్తే.. కౌన్సిల్ రద్దుకు తీర్మానం చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి కౌన్సిల్ రద్దు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 10-02-2023

## బడ్జెట్ లో కనిపించని ఫెడరల్ స్ఫూర్తి

ప్రభుత్వ ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికే వార్షిక బడ్జెట్. దానిని అందరికీ ఆమోదయోగ్యంగా రూపొందించడంలో కేంద్ర విత్తమంత్రి నిర్మలాసీతారామన్ అరితేరారు. కేవలం ఎన్నికలు జరిగే రాష్ట్రాలకో... బీజేపీ పాలిత రాష్ట్రాలకే పెద్ద పీట వేస్తున్నారనే అపవాదు ముటకట్టుకుంటోంది, దీంతో ఫెడరల్ స్ఫూర్తి కొరవడిందనే మాట బలంగా వినిపిస్తోంది. సామాన్యులకు లోటుపాట్లే కాదు.. ప్రయోజనాలు ఏమిటన్నది కూడా అంతు చిక్కకుండా అంకెలగారడీ చేయడంలో ఆమె సిద్ధహస్తులయ్యారు. అందుకే ఆమె కేంద్ర విత్తమంత్రిగా సుస్థిరంగా కొనసాగుతున్నారు. కేబినెట్ నుంచి ఉద్వాసన తప్పదన్న స్థితి నుంచి ఆమె తన స్థానాన్ని పదిలపరుచుకోవడమే కాకుండా.. మోడీ కేబినెట్ లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆమె తన తాజా బడ్జెట్ లో తనకు మాత్రమే సాధ్యమైన ఈ అంకెల గారడీని ఆమె మరొకసారి విజయవంతంగా లోక్ సభకు ప్రదర్శించారు. ఈ బడ్జెట్ అంతా అంకెల మయం.. అయితే జనాలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమిటి? వాటికి కేటాయింపులు ఎంత అంటే ఆర్థిక నిపుణులు కూడా నోరెళ్ల బెట్టాల్సిన పరిస్థితి. కరోనా సమయంలో కేంద్ర విత్త మంత్రి ఆత్మ నిర్భర్ భారత్ అంటూ సీరియల్ లా చూపిన గణాంక పరిజ్ఞానం పామరులకు ఎంత దివ్యంగా అర్థమైందో.. ఆమె లోక్ సభలో తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా అంతే అర్థమౌతుందని చెప్పడానికి సందేహించాల్సిన అవసరం లేదు. అయినా ఎన్నికల సంవత్సరం కనుక కర్నాటక వంటి బీజేపీకి కీలకమైన రాష్ట్రాల కేటాయింపుల విషయం మాత్రం ఒకింత సరళంగా వివరించారు. అది మినహాయిస్తే.. ఎన్నికల సమయంలో కూడా జనాకర్షణ పథకాలకు పెద్ద పీట వేయకుండా.. అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపైనే దృష్టి పెట్టినట్లుగా కనిపించవచ్చు. దీంతో రాజకీయ లబ్ధి కోసం కాకుండా దేశాభివృద్ధిపై దృష్టి పెట్టిన విత్తమంత్రిగా ఆమె ప్రతిష్ట, అలాగే మోడీ ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడించిందన్న భావన కలిగితే కలగవచ్చు... కానీ ఈ అంకెల గారడీతో ప్రజలకు ఒరిగిందేమిటంటే శూన్యమే అని చెప్పాలి. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కొన్ని రాష్ట్రాలకు చెందిన బడ్జెట్ లా ఉందని విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి మేలు జరగలేదని, గత రెండు దఫాలుగా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చేయలేదని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. మోడీ ప్రభుత్వం ఎంతగా విఫలమైందో చెప్పడానికి బడ్జెట్ ఒక ఉదాహరణ అని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు.బడ్జెట్లో పది లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పిస్తారని ఆశించమని, కానీ ఏడు లక్షల వరకే ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు మంచి జీతాలు ఇస్తున్నామని పేర్కొన్న కవిత, ప్రస్తుతం కేంద్ర మంత్రి ప్రకటించిన రాయితీ తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి ఉపయోగపడేది కాదని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే లబ్ధి చేకూరేలాగా కేంద్రం డెవలప్మెంట్ ప్రాజెక్టులను ప్రకటించిందని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి ప్రాజెక్టులను ప్రకటించలేదని, కనీసం తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం, రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టులలో దేనికి జాతీయ హోదా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత ఆసనం వ్యక్తం చేశారు. బడ్జెట్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం పదివేల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారని, అయితే ఎటువంటి మౌలిక సదుపాయాలను, ఎక్కడెక్కడ కల్పిస్తున్నారో వివరాలు చెప్పలేదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రెండేళ్లుగా చూస్తున్నామని తెలంగాణ రాష్ట్రానికి ఏమీ ఇవ్వడం లేదని మండిపడిన కవిత, 197 నర్సింగ్ కాలేజీలను ప్రకటించారని ఒక్కటి కూడా తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదన్నారు.ఇక తెలంగాణా వైద్య కళాశాలలను కూడా తామే నిర్మించుకుంటున్నామని కవిత చెప్పారు. కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదన్నారు. కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు 5300 కోట్ల రూపాయలు ఇచ్చారని, మరి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ఏమిటి అని, మిషన్ భగీరథ మాటేమిటని ప్రశ్నించారు . నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన ఈ రెండు ప్రాజెక్టులకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు.ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు అమలయ్యాయా? అరచేతిలో వైకుంఠం చూపినట్లుగా బడ్జెట్ లో వాగ్ధానాలు ఏ మేరకు నెరవేరాయి? బడ్జెట్ ఫలితాలు లేదా కేటాయింపుల ఫలితాలు ఆశించిన స్థాయిలో నెరవేరి ఉంటే ఇప్పుడు కేంద్రం అదే పనిగా బడ్జెట్ పై సెమినార్లు అంటూ ఊరూరా ప్రచార బాకా ఊదుకోవలసిన అవసరమే ఉండేది కాదు. ఒక వంక ద్రవ్యలోటు.. మరో పక్క రుణభారం భారత ఆర్థిక సుస్థిరతపై అనుమానాలు రేకెత్తిస్తోంది. అన్నిటికీ మించి కేంద్ర ప్రభుత్వం యూనియన్ బడ్జెట్ కేవలం కేంద్రానికి చెందిన అంశంగా.. రాష్ట్రాలకు ఇందులో ఇసుమంతైనా ప్రమేయం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నదన్న భావన ముఖ్యంగా బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో బలంగా ఉంది. ముందుగా ఆ భావనను పోగొట్టకుండా.. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరిస్తున్నదన్న భావన కలగదు. వివిధ రాష్ట్రాల సమాఖ్యగా ఉన్న ఒక ప్రజాస్వామ్య దేశంలో రాష్ట్రాలు, వాటి ఆర్థిక వనరులు, విధానాలు కూడా ప్రాధాన్యం వహిస్తాయన్నవిషయాన్ని కేంద్రం పట్టించుకోకపోవడం నిజంగా దారుణం.

# నేనే టీడీపీ అభ్యర్థిని

విజయవాడ, ఫిబ్రవరి 9, గుడివాడలో టీడీపీ అభ్యర్ధిని తానేనని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రకటించుకున్నారు. ఒక్క అవకాశం ఇస్తే ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తానని ప్రజలకు పిలుపునిస్తున్నారు. గుడివాడ పట్టణం 32వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని రావి వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని, యువతను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజలందరినీ చైతన్యవంతం చేస్తున్నామన్నారు. గత 20 ఏళ్ళలో ఎమ్మెల్యే కొడాలి నాని గుడివాడ నియోజకవర్గానికి చేసిందేమీ లేదంటున్నారు.గుడివాడ పట్టణంలోని నాగవరప్పాడు కాల్వగట్టుపై నివాసముంటున్న పేద కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపాలని అడిగినందుకు తనపై కేసులు పెట్టారన్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారని, కోర్టులో హాజరుపర్చగా ధర్మమే గెలిచిందన్నారు. ఆక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొనే దమ్ముందని చెప్పుకొచ్చారు. టీడీపీ శ్రేణులు కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నాయన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని వైసీపీ ప్రభుత్వం ఉల్లంఘిస్తోందన్నారు. ప్రజల స్వేచ్ఛను హరించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. పేదలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు దొంగ మాటలు చెప్పి లక్షల కోట్లు అప్పు చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. గుడివాడలోని ప్రజలంతా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని రావి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. తాను ఇసుక అమ్ముకోనని, మట్టిని దోపిడీ చేయనని చెప్పారు. క్యాసినో వంటి అసాంఘిక వ్యవహారాల జోలికి వెళ్ళనని మాటిస్తున్నానన్నారు. కొడాలి నాని విషయంలో ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. గుడివాడ నుండి తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గత 20ఏళ్ళుగా ఎమ్మెల్యే కొడాలి నాని నియోజకవర్గ ప్రజలను తన స్వార్ధానికి వినియోగించుకున్నారన్నారు. అధికారం వచ్చిన తర్వాత రూ.వేల కోట్లు దోచుకున్నాడన్నారని ఆరోపించారు. ప్రజలతో పని లేదన్న పద్ధతిలోనే కొడాలి నాని ముందుకు వెళ్తున్నారన్నారు. కొడాలి నాని చేసిన దుర్మార్గాలు, భూకబ్జాలను అరికడతానని అన్నారు.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో అర్హులందరికీ పథకాలను అందజేశామన్నారు. ప్రజల కోసం పని చేసే పార్టీలను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రావి విజ్ఞప్తి చేశారు. ఇటీవల గుడివాడలో పేదల ఇళ్ళ తొలగింపు వ్యవహారం తీవ్ర స్థాయిలో దుమారాన్ని రాజేసింది.దీంతో పోలీసులు రావి వెంకటేశ్వరరావు ను అరెస్ట్ చేసి జిల్లాలోని పలు చోట్లకు తిప్పారు.అర్ధరాత్రి సమయంలో స్టేషన్ కు తీసుకువచ్చి,అరెస్ట్ చేసినట్లుగా ప్రకటించి,తెల్లవారు జామున న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టారు.దీంతో న్యాయమూర్తి విచారణ చేసి రావికి బెయిల్ మంజూరు చేశారు.ఆ తరువాత రోజు నుండే రావి వెంకటేశ్వరరావు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ కార్యక్రమం పేరుతో నియోజకవర్గంలో పర్యటించటంతో స్థానిక టీడీపీ నేతలు ఉత్సాహంగా ఆయన్ను ఫాలో అయ్యారు.

# వెల్లంపల్లి జోక్యంపై గరం గరం

విజయవాడ, ఫిబ్రవరి 9,బెజవాడ దుర్గగుడి పాలక మండలి ప్రమాణ స్వీకార వ్యవహారం రాజకీయ దుమారాన్ని రాజేస్తోంది. ఇంద్రకీలాద్రి పై వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలక మండలి నియామకం చేయటం,ఇరవై నాలుగు గంటలు తిరగక ముందే బాధ్యతలను స్వీకరించటం అంతా చక ...చకా జరిగిపోయింది. అయితే ఏపీలో రెండో అతిపెద్ద ఆలయం ట్రస్ట్ బోర్డు ప్రమాణస్వీకారానికి దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం అందకపోవడం వివాదానికి కారణం అవుతోంది. స్థానిక ఎమ్మెల్యే , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పని చేసిన వెలంపల్లి శ్రీనివాసరావు అంతా తానే అన్నట్లుగా వ్యవహరించారు. దీంతో సొంత పార్టీలోనే వెలంపల్లి వ్యవహారం చర్చనీయాశంగా మారింది. ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్న వెలంపల్లి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన వారిని ఎంపిక చేసి కమిటిలో స్థానం కల్పించారు.అయితే ఇదే సమయంలో అంతా తానే అన్నట్లుగా వెలంపల్లి వ్యవహరించటం, దేవాదాయ మంత్రిని సైతం లెక్కచేయకుండా, ప్రమాణ స్వీకారానికి కూడ మంత్రిని పిలవకుండా,కార్యక్రమాన్ని పూర్తి చేయటం దుమారానికి కారణం అయ్యింది. గతంలో దేవాదాయ శాఖ మంత్రిగా పని చేసిన వెలంపల్లి శ్రీనివాసరావు కు ఆ శాఖ పై పూర్తిగా పట్టు వచ్చింది.అయితే అంతలోనే మంత్రి పదవి నుండి ఆయన్ను తప్పించారు.ఆ తరువాత నూతన మంత్రి వర్గం విస్తరణలో భాగంగా, దేవాదాయ శాఖను కొట్టు సత్యనారాయణ కు ముఖ్యమంత్రి జగన్ అప్పగించారు. మంత్రిగా కొట్టు సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. వెలంపల్లి జోక్యం చేసుకుంటూ వచ్చారు. తన శాఖలో వెల్లంపల్లి జోక్యం చేసుకోవటం పై కొట్టు సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని నేరుగా కొట్టు సత్యనారాయణ, వెలంపల్లితో మాట్లాడినట్లుగా ప్రచారం జరుగుతోంది.తనను కొట్టు సత్యనారాయణ ప్రశ్నించటం పై అసహనం వెలిబుచ్చిన వెలంపల్లి మరింత దూకుడుగా వ్యవహరిస్తూ, తాజాగా దుర్గగుడి కమిటికి సైతం మంత్రి ప్రమేయం లేకుండానే ఏర్పాటు చేసుకునేలా చక్రం తిప్పారని చెబుతున్నారు. .దీంతో ఈ వ్యవహారం పార్టీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దుర్గగుడి కమిటిలో నియమితులయని వారిలో ఎనిమిది మంది పురుషులు, ఏడుగురు మహిళలు ఉన్నారు. బీసీ వర్గానికి చెందిన తన అనుచరుడు రాంబాబుకు చైర్మన్ పదవిని వెల్లంపల్లి ఇప్పించారు. అయితే రాంబాబు ఫైనాన్స్ వ్యాపారి ,గతంలో టీడీపీ తరపున పని చేసిన సమయంలో కాల్ మనికి సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొన్నారు. తరువాత ప్రభుత్వం మారడంతో వైసీపీలో చేరి వెలంపల్లి కి సన్నిహితుడుగా మారారు. పాలక మండలిలో నియమించిన సభ్యులపైనా ఆరోపణలు ఉన్నాయి. దుర్గగుడి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో ఆసక్తికరమయిన మరో ఘటన కూడ వెలుగు చూసింది.ఇటీవల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు బొప్పన భువకుమార్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట శాసన సభ్యుడు,ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను పరస్పరం ఘర్షణ పడటం సంచలనం అయ్యింది. పార్టీలో కూడా ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాశంగా మారింది. అయితే పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను,వె లంపల్లి కలసి పాల్గొన్నారు.వేదిక పై కూడా ఇద్దరు నేతలు పక్క పక్కనే కుర్చొని కార్యక్రమాన్ని నడిపించారు.

# పాపం..ఆర్కే...



గుంటూరు, ఫిబ్రవరి 9, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి నియోజకవర్గంలో ఎక్కడ పర్యటించినా నిరసన సెగలు తప్పడం లేదు. ఇటీవల ఇప్పటం గ్రామానికి వెళ్తే కూల్చివేతలపై నిరసనలు వ్యక్తం చేశారు. తాజాగా ఆయన మంగళగిరి పట్టణంలో పర్యటించినా నిరసనలు తప్పలేదు. ఉండవల్లి అంబేద్కర్ నగర్ లో మంచినీటి పైప్ లైన్ పరిశీలనకు ఎమ్మెల్యే ఆర్కే వచ్చారు. ఆయన వస్తున్న సమయంలో ఆ కాలనీలో కొంత మంది గుమికూడి ఉన్నారు. వారంతా తన కోసం ఎదురు చూస్తున్నారనుకున్న ఎమ్మెల్యే వారి ముందు కారు ఆపారు.కానీ వారంతా ఎమ్మెల్యే వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజధాని తరలింపుపై సమాధానం చెప్పాలని తమతో మాట్లాడేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యేను వారు ప్రశ్నించారు. రాజధాని ద్రోహి అంటూ నినాదాలు ఉండవల్లి క్వారీ నుంచీ మట్టి తరలింపుపై నిరసన వ్యక్తం చేశారు. వారు తమ సమస్యలను ప్రధానంగా ప్రస్తావించి గట్టిగా ప్రశ్నించడంతో ఆయన వెంటనే వాహనం ఎక్కి అక్కడ నుంచి వెళ్లిపోయారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకుండా వెళ్లడంతో స్థానిక మహిళలు ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి గత ఎన్నికల్లో నారా లోకేష్ పై విజయం సాధించారు. అయితే అందు కోసం ఆయన చాలా హామీలు ఇచ్చారు. నారా లోకేష్ పై గెలిపిస్తే.. మంత్రి పదవి ఇస్తామని సీఎం జగన్ కూడా మంగళగిరిలో హామీ ఇచ్చారు. అయితే ఆయనకు మంత్రి పదవ రాలేదు. అలాగే.. ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు అవసరమైన నిధులు కూడా పెద్దగా అందుబాటులోకి రాలేదు. రాజకీయ పరంగా మంగళగిరి సున్నితమైన స్థానం కావడం .. ఈ సారి కూడా తానే పోటీ చేస్తానని నారా లోకేష్ ప్రకటించారు. దీంతో వైసీపీ హైకమాండ్.. ఈ సారి ఆర్కేకు బదులుగా ఇతరులకు టిక్కెట్ ఇవ్వాలన్న ఆలోచన చేస్తోందన్న ప్రచారం జరుగుతోంది. ఈ కారణం ఏమో కానీ.. ఆర్కే నియోజకవర్గంలో పర్యటించడం తగ్గించారు. సమస్యలు పరిష్కారం కాకపోవడం.. నియోజకవర్గంలో కూడా పెద్దగా అందుబాటులో ఉండకపోవడంతో.. ఆయన నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. అదే సమయంలో సొంత పార్టీలో నేతల్ని ఏక తాటిపైకి ఉంచలేకపోతున్నారు. ఆయనకు వ్యతిరేకంగా మరో వర్గం కూడా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ పరిణామాలన్నింటితో మంగళగిరిలో ఎప్పుడు పర్యటించినా ఆళ్ల రామకృష్ణారెడ్డికి నిరసనలు ఎక్కువగా తగులుగుతున్నాయి. ముఖ్యమంత్రి సీఎం జగన్ నివాసం.. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోనే ఉంటుంది. అమరావతి గ్రామాలు కూడా ఎక్కువగా నియోజకవర్గంలో ఉంటాయి.ఎన్నికలకు ముందు రాజధాని అమరావతేనని.. మార్చే ప్రశ్నే లేదని చెప్పిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇప్పుడు మూడు రాజధానులకు మద్దతిస్తున్నారు. ఈ కారణంగా రాజధాని రైతులు, అమరావతిని రాజధానిగా కోరుకునేవారు కూడా ఆయన పర్యటనల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# కోటంరెడ్డితో వచ్చేది ఎవరు..

నెల్లూరు, ఫిబ్రవరి 9, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపికైన తర్వాత ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పీడ్ పెంచారు. తొలిసారిగా కార్పొరేటర్లతో మీటింగ్ పెట్టిన ఆయన స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 26మంది అధికార పార్టీ కార్పొరేటర్లు ఉండగా వారిలో కేవలం 18మంది మాత్రమే ఆయన వద్దకు వచ్చారు. మిగతా వారంతా కోటంరెడ్డి టీమ్ లో ఉన్నారు.వచ్చిన కార్పొరేటర్లతో ప్రత్యేకంగా సమావేశమైన ఆదాల.. గతంలో లాగా కాకుండా కార్పొరేటర్లకు పూర్తి స్వేచ్ఛ ఇస్తామన్నారు. వారికి సమస్యలుంటే నేరుగా తనకి కాల్ చేయాలని చెప్పారు. అధికారులతో చెప్పి పనులు చేపిస్తామన్నారు, కార్పొరేషన్ లో రెండు మూడు రోజుల్లో సమావేశం పెడతామని చెప్పారు. వారం రోజుల్లో డివిజన్లలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన నిధులు తెస్తానన్నారు. తనతో కలసి రాని వారి స్థానాల్లో డివిజన్ ఇన్ చార్జ్ లను నియమిస్తామని హెచ్చరించారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి పార్టీని విడిపోయినా, కార్యకర్తలు స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, రూరల్ పరిధిలోని సర్పంచ్ లు, జడ్పీటీసీలు.. వీరంతా పార్టీతోనే ఉంటారని అధిష్టానం అంచనా వేసింది. అయితే మొదటి రెండురోజుల్లో నాయకులంతా కోటంరెడ్డి ఆఫీస్ లో కనిపించారు. ఆ తర్వాతే మెల్లమెల్లగా వారిలో చలనం మొదలైంది.విజయ భాస్కర్ రెడ్డి అనే కార్పొరేటర్, తన కార్యాలయంలో కోటంరెడ్డి బ్యానర్లు, ఫ్లెక్సీలు తీసేయించిన తర్వాత అసలు కథ మొదలైంది. ఆయన ఇంటికెళ్లి కోటంరెడ్డి విచారించడం, ఆ తర్వాత కోటంరెడ్డిపై సదరు కార్పొరేటర్ కిడ్నాప్ కేసు పెట్టడంతో ఈ వ్యవహారం అనేక మలుపులు తిరిగింది. కోటంరెడ్డి కూడా ప్రెస్ మీట్ పెట్టి తానెవర్నీ బెదిరించలేదన్నారు. అవసరమైతే తనపై హత్యాయత్నం కేసు కూడా పెట్టుకోవచ్చని చెప్పారు. అయితే విజయ భాస్కర్ రెడ్డి మాత్రం తాను వైసీపీలోనే ఉంటానని, కోటంరెడ్డి కోటరీలో చేరేది లేదన్నారు. ఆ తర్వాత బొబ్బల శ్రీనివాస్ యాదవ్ వంటి కరడుగట్టిన కోటంరెడ్డి అభిమాని కూడా ఆదాల గూటికే చేరుకున్నారు. ఆయనతోపాటు కోటంరెడ్డి సపోర్ట్ తోనే ఎదిగిన మహిళ కార్పొరేటర్లు కూడా ఆదాలకు జై అన్నారు. ఇలా ఒక్కొక్కరే ఆదాల క్యాంప్ కి వచ్చేశారు. ప్రస్తుతం రూరల్ పరిధిలో 26 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో 18మంది ఆదాల దగ్గరకు వచ్చి చేరారు.ఎవరు ఎటు ఉన్నా నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి.. తాను కోటంరెడ్డి వెంటే ఉంటానని చెప్పారు. తమకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన ఆయన్ని వదిలిపెట్టి వెళ్లేది లేదన్నారు. దీంతో కొంత గందరగోళ వాతావరణం ఏర్పడింది.

# గుర్రు గుర్రుగా గ్రంధి శ్రీనివాస్

ఏలూరు, ఫిబ్రవరి 9, గ్రంధి శ్రీనివాస్. భీమవరం ఎమ్మెల్యే. రాష్ట్రం దృష్టిని ఆకర్షించేలా గత ఎన్నికల్లో నెంబర్ వన్ విజయాన్ని సాధించినా గుర్తింపు విషయంలో ఆయన స్థానం ఎన్నో నెంబరో అర్థం కావడం లేదట. రెండుసార్లూ మంత్రివర్గంలో చోటు దక్కలేదు. ఆ విషయంలో అసంతృప్తి లేకపోయినా జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆయన్ని ఆవేదనకు లోను చేస్తున్నాయట. అధినేతని ఒప్పించి.. జనాన్ని మెప్పించినా రావాల్సిన గుర్తింపు ఇంకా దక్కలేదని గ్రంధి అనుచరుల్లోనూ అసంతృప్తి ఉందట. గ్రంధికి ప్రాధాన్యం లేకపోవడం వెనుక నియోజకవర్గ పరిధిలో పవర్‌ఫుల్ గ్రూప్ పాలిటిక్స్ ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే సన్నిహితులు.నరసాపురం లోక్‌సభ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో గ్రంధి శ్రీనివాస్‌తోపాటు నరసాపురంలో ముదునూరి ప్రసాదరాజు, ఆచంటలో చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తణుకులో కారుమూరి నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెంలో కొట్టు సత్యనారాయణ ఉన్నారు. వీరిలో ముగ్గురికి మంత్రి పదవి దక్కడంతోపాటు ప్రసాదరాజుకు చీఫ్‌విప్ పదవి లభించింది. పవన్ కల్యాణ్‌ను ఓడించిన గ్రంధికి ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందని చెప్పుకొచ్చిన వారంతా తర్వాత పెదవి మెదపడం లేదు. ఎన్నికలు గడిచి మూడున్నరేళ్లు అయినా ఆయనకు ఆశించిన గుర్తింపు, పదవి రాలేదనేది ఆయనతోపాటు ఆయన అనుచరగణంలో అసంతృప్తిగా ఉందట. నరసాపురం పార్లమెంటు పరిధిలో గ్రంధితోపాటు గెలిచిన నలుగురికి కేబినెట్ హోదా రావడమే కాదు.. భీమవరానికే చెందిన కొయ్యే మోషేన్‌రాజును శాసన మండలి ఛైర్మన్‌ను చేశారు. దీంతో తన స్థానం ఏంటనేది గ్రంధికి అంతుబట్టడంలేదట. నెంబర్‌వన్‌గా ఉండాల్సిన గ్రంధిని ఇపుడు ఎన్నో నెంబర్‌గా చూస్తున్నారనేది ఆయన అనుచరుల ప్రశ్న.గ్రంధి శ్రీనివాస్‌కు అధినేత తగిన ప్రాధాన్యం కల్పించకపోవడంపై ఆయనతోపాటు అనుచరగణంలో అనుమానాలు రేకెత్తుతున్నాయట. మొదటి నుంచీ పార్టీతో కలిసి నడుస్తున్న గ్రంధిని కాదని భీమవరంలో మరో పవర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారేమో అని సందేహిస్తున్నారట. భీమవరం చుట్టూ పవర్ పాలిటిక్స్ చేస్తున్న నాయకులు ఎక్కువగా ఉండటంతో గ్రంధికి అవకాశం దక్కకుండా పోయిందని టాక్. వచ్చే ఎన్నికల్లోనూ భీమవరంలో వైసీపీ తన బలాన్ని చాటాలంటే పార్టీ నుంచి తగిన ప్రాధాన్యం ఈ ప్రాంతానికి.. ఇక్కడి నాయకులకు ఇవ్వాలని సూచిస్తున్నారట. ఇదే పరిస్థితి కొనసాగితే కేడర్‌లో అసంతృప్తి దేనికైనా దారితీయొచ్చని ఎమ్మెల్యే ఆలోచనలో పడుతున్నారట. వచ్చే ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరైనా.. మరోసారి తలపడటానికి.. గెలవడానికి సిద్ధం అంటున్న గ్రంధి శ్రీనివాస్ తనకు తగిన గుర్తింపు కూడా కావాలని కోరుతున్నారట. మరి మూడున్నరేళ్ల తర్వాతైనా ఆయనకు అధినేత ఆశీసులు లభిస్తాయా లేక సాగదీస్తారో చూడాలి.

# అప్పులపై రాజకీయ రభస

గుంటూరు, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న అప్పుల అంశం ప్రతీ సారి హైలెట్ అవుతూనే ఉంది. తాజాగా ప్రభుత్వం సమయానికి జీతాలివ్వలేకపోతూండటంతో మరోసారి హైలెట్ అయింది. ఈ క్రమంలో అప్పుల్లో ఫస్ట్ ..అభివృద్ధిలో లాస్ట్ అంటూ ఏపీ ఆర్థిక పరిస్థితిపై మరోసారి అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. రాష్ట్రం అప్పుల్లో మునిగిపోవడానికి కారణం మీరంటే మీరని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ విమర్శలు, ఆరోపణల్లో నిజమెంత ?ఏపీ సిఎం జగన్ని నిన్నటివరకు సిబిఐ దత్తపుత్రడిగా అభివర్ణించిన జనసేన అధినేత ఇప్పుడు అప్పురత్నగా బిరుదు ఇచ్చారు. ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విపక్షాలు గగ్గోలు పెడుతూనే ఉన్నాయి. శ్రీలంక తరహాలోనే రేపో మాపో ఏపీ కూడా దివాళా తీయడం ఖాయమని కూడా జోస్యం చెప్పాయి. అయితే ఈ ఆరోపణలు, విమర్శలను అధికారపార్టీ ఖండించింది. అంతేకాదు ఈ అప్పులకు కారణం కూడా చంద్రబాబేనని ఆరోపించింది. కొత్తరాష్ట్రానికి సిఎంగా వచ్చిన చంద్రబాబు ఆ నాడు కోట్లు ఖర్చు పెట్టి అన్నీ తాత్కాలిక భవనాలే కట్టిందని తెలిపింది. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉన్నప్పటికీ ఓటుకు నోటు కేసుతో ఏపీకి పరుగులు పెట్టి అమరావతి వేదికగా రియల్ వ్యాపారం చేసిందని , అన్నీ తాత్కాలికంగా కట్టి ప్రజాధానాన్ని కోట్లలో వృదా చేసిందని ఆరోపిస్తోంది. ఇలా అప్పుల విషయంలో ప్రతీసారి అధికార-విపక్షాల మధ్య ఈ తరహా ఆరోపణలు రావడం మాములు కావడంతో ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే 2019 తో పోలిస్తే ఇప్పుడు అప్పులు ముఖ్యంగా ఈ 9 నెలల కాలంలో ఏపీ చేసిన అప్పులే 55 కోట్లకు పైగా ఉందని తేలడంతో ఇప్పుడీ విషయాన్ని హైలెట్ చేస్తూ జనసేన కార్టూన్ రూపంలో సెటైరికల్ గా విమర్శించింది. అటు లోకేష్ కూడా అప్పులపై కామెంట్ చేయడంతో అధికారపార్టీ అలర్ట్ అయ్యింది. ఈ అప్పులన్నీ మీ నాన్న చంద్రబాబు టైమ్ లోవే జరిగిందని మంత్రి రోజా కౌంటర్ ఇచ్చారు. డిస్కంలతో సహా పలు అభివృద్ధి పనులకు ఆనాడు చంద్రబాబు వేల కోట్ల రూపాయలు చెల్లించకపెండింగ్ లో పెట్టారని అవన్నీ జగన్ హయాంలో తీర్చారని చెబుతూ లెక్కలతో సహా మరోసారి సిద్ధమయ్యారు. అంతేకాదు విపక్షాల ఆరోపణలకు త్వరలో జరగనున్న అసెంబ్లీ వేదికగా ప్రజలకు వివరించాలని కూడా అధికారపార్టీ ఆలోచన చేస్తోంది.2019లో 2.24లక్షల కోట్లు ఉంటే ఇప్పుడు అది రూ.4.42 లక్షల కోట్లకు ఏపీ అప్పు చేరింది. ఇది కాకుండా బడ్జెటేతర అప్పు కూడా పెరిగిపోతుండటంతో విపక్షాలు ఈ అంశంపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. రానున్న ఎన్నికల్లో అప్పుల అంశం కూడా కీలకంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.కొత్త రాష్ట్రం అభివృద్ధికి కేంద్రం ఎంత నిధులు ఇస్తోంది..రాష్ట్రం ఎందుకు ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేస్తుందన్న విషయంపై కాకుండా అధికార-విపక్షాల మధ్య చర్చ మీరంటే మీరు కారణమని తిట్టుకోవడానికే సరిపోతుండటంపై ప్రజల్లోనూ అసహనం వ్యక్తమవుతోంది.

# 12 ఏళ్ల తర్వాత బైపాస్ కు మోక్షం

విజయవాడ, ఫిబ్రవరి 9, విజయవాడ మీద ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించేందుకు ఎన్టీఆర్ జిల్లా పొట్టిపాడు నుంచి గుంటూరు జిల్లా కాజ వరకు 49.3 కి.మీ. పొడవున ఈస్ట్ బైపాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. దాదాపు రూ.4,607 కోట్ల రుపాయల అంచనాతో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. కృష్ణాజిల్లా పొట్టిపాడు నుంచి గుంటూరు జిల్లా కాజ వరకు మొత్తం 49.3 కి.మీ. మేర నిర్మించేలా కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు రూపొందించింది.కృష్ణానదిపై వారధి దిగువున 3.750 కి.మీ. వంతెన కూడా నిర్మిస్తారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు రూ.4,607.80 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. విజయవాడకు పశ్చిమం వైపు చిన్నఅవుటపల్లి నుంచి గొల్లపూడి మీదుగా కాజ వరకు బైపాస్ నిర్మాణం జరుగుతుండగా, తూర్పువైపు కూడా బైపాస్ కావాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రభుత్వ ప్రతిపాదనకు సమ్మతి తెలిపిన భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎలైన్‌మెంటు ఖరారు, డీపీఆర్ సిద్ధం చేయిస్తోంది.ఈస్ట్ బైపాస్ నిర్మాణానికి మొదట 40కి.మీ. మేర పొడవున నిర్మించాలని భావించారు. ఇందులో నాలుగు మార్గాలను పరిశీలించి తీసుకున్నారు. ఇందులో 49.3 కి.మీ. ఎలైన్‌మెంటుకు ఎన్‌హెచ్ఏఐ ఆమోదం తెలిపే వీలుందని అధికారులు చెబుతున్నారు. దాదాపుగా ఖరారైన ఎలైన్‌మెంటు కృష్ణాజిల్లా పరిధిలో 29.5 కి.మీ., గుంటూరు జిల్లా పరిధిలో 19.770 కి.మీ. మేర ఉంటుంది. 100 కి.మీ. వేగంతో వాహనాలు ప్రయాణించేందుకు వీలుగా నాలుగు వరుసలుగా ఈస్ట్ బైపాస్ నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో ఆరు వరుసల విస్తరణకు వీలుగా 60 మీటర్ల వెడల్పుతో ఎలైన్‌మెంటు ఖరారు చేస్తున్నారు.మొత్తం 295 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుందని అంచనా వేశారు. జాతీయ రహదారి నిర్మాణ వ్యయం 2,215.48 కోట్లు, 295 ఎకరాల భూసేకరణతో పాటు, వాటిలో ఉన్న నిర్మాణాలకు పరిహారంగా రూ.1,176.08 కోట్లు, విద్యుత్ స్తంభాలు, కాల్వలను పక్కకు మార్చేందుకు రూ.39.41 కోట్లు, జీఎస్టీ రూ.1,176.82 కోట్లు కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.4,607.80 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు రూపొందించారు. తూర్పు బైపాస్ నిర్మాణంలో కృష్ణానదిపై వంతెనతో పాటు , 22 ప్రధాన వంతెనలు, 2 ఆర్వోబీలు, ఒక ఫ్లైఓవర్, 2 ఇంటర్‌ఛేంజ్‌లు నిర్మించేలా ప్రాథమిక డిజైన్ ఖరారు చేశారు.కృష్ణా తూర్పు బైపాస్ కృష్ణాజిల్లా ఉంగుటూరు, గన్నవరం, కంకిపాడు, తోట్లవల్లూరు, పెనమలూరు, ఉయ్యూరు మండలాల్లోని.. ఆత్కూరు, పెదఅవుటపల్లి, అల్లాపురం, బుతిమిల్లిపాడు, తెన్నేరు, తరిగొప్పుల, మారేడుమాక, కోమటిగుంట, మానికొండ, కోలవెన్ను, దావులూరు, నేపల్లె, చలివేంద్రపాలెం, బొడ్డపాడు, రొయ్యూరు మీదుగా వెళ్లనుంది. అక్కడినుంచి కృష్ణా నదిపై వంతెన దాటాక గుంటూరు జిల్లాలోని కొల్లిపర్ల, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని.. వల్లభాపురం, పెరకలపూడి, చుక్కపల్లివారిపాలెం, మోరంపూడి, చిలువూరు, తుమ్మపూడి, చినకాకాని, కాజ గ్రామాల మీదగా ఎన్‌హెచ్-16లో కలుస్తుంది.తరిగొప్పుల, మోరంపూడిల వద్ద రైల్వేలైన్లు, దావులూరు వద్ద మచిలీపట్నం-విజయవాడ జాతీయరహదారి మీదగా తూర్పుబైపాస్ వెళ్లేలా ఎలైన్‌మెంటు రూపొందించారు. డిపిఆర్‌కు తుది ఆమోదం లభించాల్సి ఉందని, చివర్లో స్వల్ప మార్పులు ఉండే వీలుందని అధికారులు చెబుతున్నారు. బైపాస్ నిర్మాణానికి భూసేకరణ వ్యయాన్ని రాష్ట్రప్రభుత్వం భరించాలని తొలుత కేంద్రం కోరింది.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో నిధులు వెచ్చించే పరిస్థితి లేదని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలిపింది. దీంతో ప్రాజెక్టు నిర్మాణంలో వినియోగించే వివిధ ఖనిజాలకు తీసుకునే సీనరేజి ఫీజు, నిర్మాణ సామగ్రికి రాష్ట్ర జీఎస్టీని మినహాయించాలని కేంద్రం సూచించింది. విజయవాడకు సమీపంలో నిర్మించనున్న మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్‌కు 100 ఎకరాలు ఉచితంగా కేటాయించాలని కేంద్రం కోరింది. దీంతో మంగళగిరిలో 100 ఎకరాలను రాష్ట్రప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు నిధులను సర్దుబాటు చేయనున్నారు.

## ప్రతిపక్షాల యాత్రలకు దీటుగా జగన్ యాత్ర

విజయవా, ఫిబ్రవరి9,ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరగడానికి ఇంకా 14 నెలలకుపైగా సమయం ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలన్నీ రంగంలోకి దిగిపోయాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు... ప్రభుత్వ పాలన దారుణంగా ఉందని "ఏపీకి ఇదేం ఖర్మ" పేరుతో జిల్లాల్లో పర్యటిస్తున్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. మరో వైపు జనసేనాని పవన్ కల్యాణ్ త్వరలో వారాహి యాత్ర ప్రారంభించబోతున్నారు. అందరూ ప్రజల్లోకి వెళ్తూంటే.. మరి వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ ఎలాంటి ప్రచార వ్యూహం అవలంభించబోతున్నారన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు జగన్ కూడా ఫైనల్ చేసుకున్నారని.. ఏప్రిల్ నుంచి రంగంలోకి దిగుతారని అంటున్నారు. ఇంతకూ జగన్ ఏం చేయబోతున్నారంటే ?అసెంబ్లి బడ్జెట్ సమావేశాల తరువాత సీఎం జగన్ బస్సు యాత్ర నిర్వహించాలని అనుకుంటున్నారు. బస్సు యాత్రలోనే పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టాలని యోచిస్తున్నారు. ఆదిశగా ఇప్పటికే ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. అసెంబ్లి సమావేశాల తరువాత రూట్‌మ్యాప్ కూడా ఖరారు చేయనున్నారు. వీటికంటే ముందుగా మరో వినూత్న కార్యక్రమానికి జగన్ శ్రీకారం చుట్టబోతున్నారు. ఈనెల 11 నుండి సంక్షేమ ఫలాలు అందుతున్న ప్రతి ఇంటికీ 'మా నమ్మకం నువ్వే జగనన్న' అనే నినాదంతో స్టిక్కర్లను అంటించనున్నారు. పై మూడు కార్యక్రమాలను నిర్వహించి ప్రజలతో మరింత మమేకం కావాలని సీఎం జగన్ యోచిస్తూ ఆదిశగా అడుగులు వేయబోతున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గరపడేకొద్దీ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు వివిధ కార్యక్రమాల పేరుతో నిరంతరం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. అందులో భాగంగానే టీడీపీ యువగళం పేరుతో లోకేష్ పాదయాత్రను ప్రారంభించారు. మరోవైపు జనసేన అధినేత కూడా త్వరలో వారాహి యాత్ర చేపట్టాలని యోచిస్తున్నారు. ఇప్పటికే నవరత్నాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు అవసరమైన సంక్షేమ ఫలాలను అందిస్తున్న సీఎం జగన్ ఇప్పటివరకూ ప్రజలకు అందిన పథకాల గురించి వివరించేందుకు పల్లె నిద్ర బస్సు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారు. బస్సు యాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో పర్యటిస్తూ ప్రతి రోజూ ఏదో ఒక గ్రామంలో పల్లె నిద్ర చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లో పల్లె నిద్ర చేసే సందర్భంలో రచ్చబండ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని యోచిస్తున్నారు. గతంలోనే రచ్చబండ నిర్వహించాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. అయితే, కోవిడ్ తదితర కారణాలవల్ల రచ్చబండ కార్యక్రమం కొంత జాప్యం జరిగింది. చివరి ఆరేడు నెలలు ప్రజల్లో ఉండేలా జగన్ కార్యక్రమాలు ఖరారవుతాయి. 2019 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో విజయం సొంతంచేసుకున్న జగన్ వచ్చే ఎన్నికల్లో కూడా మరో సంచలన విజయాన్ని సొంతం చేసుకోవాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ప్రతి ఎమ్మెల్యేను గడప గడపకు వెళ్లమని ఇప్పటికే ఆదేశాలిచ్చారు. గత ఏడాది మే 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి రెండు నెలలకు ఒకసారి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సీఎం జగన్ వర్క్ షాపును నిర్వహించి ఎమ్మెల్యేల పనితీరును వివరిస్తూ వస్తున్నారు. ఈనేపథ్యంలోనే ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేస్తూ నిరంతరం ఎమ్మెల్యేలను ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఏపీలో ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలూ సమాయత్తమయ్యాయి. రంగంలోకి దిగిపో?యి. చివరి ఆరేడు నెలలు నేతలంతా రోడ్లపైనే కనిపించనున్నారు.

### మానవత్వంతో స్పందించిన ఖాకీలు

విజయనగరం ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా పొట్టంగి బ్లాక్ సొరద గ్రామానికి చెందిన ఈడే గురు (30 సం.లు) అనే మహిళ అనారోగ్య కారణాలతో విశాఖపట్నం జిల్లా సంగివలస వద్ద గల అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం భర్త సాములు జాయిన్ చేశారు. చికిత్స అందించిన వైద్యులు చికిత్సకు స్పందించడం లేదని తిరిగి సొంత ఊరు తీసుకొని వెళ్ళిపోవాలని తెలిపారు.చేసేది ఏమీ లేక భార్యను తీసుకొని, ఆటోలో విజయనగరం వస్తుండగా మార్గ మధ్యంలో భార్య ఈడే గురు మరణించారు. ఆర్ధంతరంగా ఆటో డ్రైవరు చెల్లూరు రింగు రోడ్డులో వారిని దించేసి, వెళ్ళిపోయారు. దిక్కుతోచని స్థితిలో భర్త తన భార్య శవాన్ని ఎలా ఒడిస్సాకు చేర్చాలో తెలియక భార్య శవాన్ని భుజం మీద వేసుకొని, కాలి నడకన బయలుదేరగా, స్థానికులకు ఏమీ జరిగిందో తెలియక, అతను ఒడియాలో చెప్పిన విషయం అర్ధంకాక స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న రూరల్ సిఐ టివి తిరుపతిరావు, గంట్యాడ ఎస్ఐ కిరణ్ కుమార్ తో కలిసి, చెల్లూరు రింగు రోడ్డులో వెళ్లి పరిశీలించగా, సదరు వ్యక్తి భార్య శవంను భుజాన వేసుకొని, వెళ్ళతుండందం గమనించి, అతని ద్వారా విషయం తెలుసుకొని, ఒడిస్సాలో అతని బంధువులతో ఫోనులో మాట్లాడారు. వారి విజ్ఞప్తి మేరకు రూరల్ సిఐ టివి తిరుపతిరావు ఒడిస్సా రాష్ట్రం సుంకి వరకు అంబులెన్స్ ఏర్పాటు చేశారు. వారిని అంబులెన్స్ లో ఒడిశా రాష్ట్రం సుంకికి ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించి, మానవత్వం చూపారు. పోలీసులు అందించిన సహాయానికి శాములు కృతజ్ఞతలు తెలిపాడు.

## కమలం... వ్యూహాత్మక మౌనం




విజయవాడ, ఫిబ్రవరి 9,బీజేపీ వ్యూహం ఏమిటి?..జనసేన పార్టీతో మైత్రి వెనుక వ్యూహం ఏమిటి? మైత్రి విషయంలో కమలం పార్టీ జనసేనతో ఆడుతున్న దాగుడుమూతలు ఎవరిని కన్ఫ్యూజ్ చేయడానికి. ఈ రాజకీయ క్రీడతో ఏం సాధించాలని అనుకుంటోంది. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా రాజకీయ వర్గాలలో నలుగుతున్నచర్చ ఇదే. ఏపీలో రాజకీయ గందరగోళం అన్నది బీజేపీలోనే తప్ప ప్రజలలో కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.జన సేనాని పవన్ కల్యాణ్ తన విధానమేమిటి? దారేమిటి? లక్ష్యం ఏమిటి? అన్న క్లారిటీతో ఉన్నారు. ప్రజలకు కూడా ఆ విషయం విస్పష్టంగా చెప్పేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎట్టి పరిస్థితుల్లోనూ చీలనీయను అనడంతోనే పవన్ కల్యాణ్ తన మనసులో మాటను విస్పష్టంగా బయటపెట్టేశారు. ఇక్కడే బీజేపీ గందరగోళంలో పడింది. పవన్ పొత్తు ఎవరితో అన్నది తేలిపోవ డంతో.. బీజేపీతో మైత్రికి బీటలు వారాయా అన్న అనుమానం ఆ పార్టీలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే జనసేనను మిత్రపక్షంగా కాకుండా వైరి పక్షంగా అనుమానంతో చూస్తోంది. అయితే పూర్తిగా తెగతెంపులు చేసుకోకు ండా.. జనసేనతోనే తమ పొత్తు అంటూ ప్రకటనలు గుప్పిస్తూ పవన్ ను కన్ఫ్యూజ్ చేయాలన్న వ్యూహాన్ని అనుసరిస్తోంది. కలిసి వస్తే జనసేనతోనే పొత్తు అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేస్తూ ఇటు ప్రజలను కూడా గందం గోళంలోకి నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నది.రోడ్ మ్యాప్ విషయంలో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరిస్తోంది బీజేపీ. అయితే బీజేపీలోని ఒక వర్గం వారు మాత్రం రాష్ట్ర నాయకత్వం వ్యాఖ్యలకు, వ్యూహాలకు పార్టీ హైకమాండ్ సమ యం చూసి చెక్ పెడుతుందని అంటున్నారు. అయితే ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ విషయంలో పార్టీ కేంద్ర నాయకత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని బట్టి చూస్తే రాష్ట్ర బీజేపీలోని రెండు వర్గాలతోనూ పార్టీ హైకమాండ్ డబుల్ గేమ్ ఆడుతోందా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. జనసేనతో తెగతెంపులు అయ్యేలా, అందుకు జనసేనాని పవన్ కల్యాణే కారణం అనేలా బీజేపీ రాష్ట్ర నాయకులు వ్యవహరిస్తున్న తీరుకు ఆపార్టీ అగ్రనేతల ఆశీస్సులున్నాయా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమౌతున్నాయి.బీజేపీ రాష్ట్ర క్యాడర్ కూడా ఇవే సందేహాలను వ్యక్తం చేస్తోంది. కలిసి వస్తేనే జనసేన.. లేకపోతే జనంతోనే మా పొత్తు అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చేసిన వ్యాఖ్యలు కచ్చితంగా జనసేనానిని రెచ్చగొట్టే వ్యూహంతో చేసినవేనని అంటున్నారు. అలాగే ఇటీవల భీమవరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన రాజకీయ తీర్మానంలో కూడా జనసేనతో పొత్తు ఉంటుందన్న స్పష్టత లేకపోవడం, భావసారూప్యత ఉన్న పార్టీతో పొత్తు అంటూ పేర్కొనడం కూడా బీజేపీ, జనసేనల మైత్రి ఉందా.. ఉంటుందా.. అన్న సందేహాలకు తావిచ్చింది. ఒక వైపు మిత్ర పక్షం అంటూనే మరో వైపు జనసేనను, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ద్వారా రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్రజలకు ఏం సంకేతాలు ఇవ్వాలనుకుంటోందన్న ప్రశ్న తలెత్తుతోంది. అదే సమయంలో బీజేపీ హై కమాండ్ మాత్రం జనసేనతో మైత్రి విషయంలో ఎలాంటి శషభిషలూ లేకుండా సానుకూల ప్రకటనలు చేస్తోంది.తెలంగాణలో బీఆర్ఎస్ ను ఎదుర్కొని విజయం సాధించాలంటే బీజేపీకి.. ఆ రాష్ట్రంలో కూడా అసంఖ్యాక అభిమాన బలం ఉన్న జనసేనాని అండ అవసరం. ఇప్పటికే జనసేనాని తెలంగాణలో జనసేన పోటీ ఉంటుందన్న స్పష్టత ఇచ్చారు.తెలంగాణలో ఖమ్మం సభ తరువాత తెలుగుదేశం కూడా చురుకుగా మారింది. ముందుముందు మరిన్ని సభలతో ఎన్నికల నాటికి బలీయ శక్తిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో బీజేపీకి రెండు పార్టీల అండా లేకుండా తెలంగాణలో అధికారంలోకి రావడం అంత తేలిక కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.అందుకే ఏపీలో బీజేపీ రాష్ట్ర నాయక త్వం జనసేనతో పొత్తు, మైత్రి పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేసినా అధిష్ఠానం మాత్రం మౌనన్నే ఆశ్రయిస్తోందంటున్నారు. పరిస్థితులను బట్టి తెలంగాణలో బీజేపీ అవసరాలను బట్టి ఏపీలో బీజేపీ పొత్తల విషయంలో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు. రాష్ట్ర నాయకుల ప్రకటనలతో సంబంధం లేకుండా జీవీఎల్ వంటి బీజేపీ నేతలు జనసేనతో మాత్రమే తమ పార్టీ పొత్తు ఉంటుందని స్పష్టం చేస్తున్నారని అంటున్నారు.

## ఆయిల్ ఫ్యాక్టరీ బాధితులకు 25 లక్షల సాయం

కాకినాడ, ఫిబ్రవరి 9,కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేటలోని అంబటి సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీలో గురువారం ఉదయం జరిగిన దుర్ఘటనలో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం సాయం ప్రకటించింది. ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికుల కుటుంబాలకు.. ఒక్కో కుటుంబానికి 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు. గురువారం ఉదయం ప్రమాదం జరిగినట్లు తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. అధికారులతో కలిసి జి.రాగంపేటలోని ఆయిల్ ఫ్యాక్టరీకి వెళ్లారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాద కారణాలను ఆరా తీశారు. ఉదయం 7 గంటల సమయంలో ఫ్యాక్టరీలోని ఆయిల్ ట్యాంక్ ను శుభ్రపరిచే సందర్భంలో ఊపిరి ఆడక ఏడుగురు వ్యక్తులు మరణించారని, వీరిలో ఐదుగురు అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరుకు చెందిన వారు కాగా, మరో ఇద్దరు పెద్దాపురం మండలం పులిమేరు గ్రామానికి చెందిన వారని వివరించారు. పాడేరుకు చెందిన ఐదుగు వ్యక్తులు.. వెచంగి కృష్ణ (35), వెచంగి నరసింహ (38), వెచంగి సాగర్ (20), కురవడు బంజుబాబు, కుర్రా రామారావు కాగా, పులిమేరుకు చెందిన ఇరువురు వ్యక్తులు కట్టమూరి జగదీష్ (25), యల్లమిల్లి దుర్గాప్రసాద్ లు గా గుర్తించారు. ప్రమాదం వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామని, ఒక్కొక్కరికీ 25 లక్షలు వంతున ఎక్స్ గ్రేషియా సహాయన్ని ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసుకున్న పోలీసులు... ప్రమాదం జరిగిన ఫాక్టరీని సీజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రమాదానికి కారణాలపై సమగ్ర విచారణకు జాయింట్ కలెక్టర్, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, జిల్లా పరిశ్రమల అధికారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, పెద్దాపురం ఆర్డీవోలతో కూడిన ఐదుగురులు అధికారుల బృందాన్ని నియమించామని, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని ఈ బృందాన్ని ఆదేశించామని కలెక్టర్ కృతికా శుక్లా స్పష్టం చేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ రాధాకృష్ణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొన్నారు.ఆయిల్ ఫ్యాక్టరీ ట్యాంకర్ క్లీనింగ్ ఘటనలో కార్మికులు మృతి చెందడం పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తరచూ పరిశ్రమల్లో అనూహ్యంగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రాష్ట్రం ప్రభుత్వం, అధికారులు వారికి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరును సోము వీర్రాజు తీవ్రంగా తప్పు పట్టారు. రాష్ట్రంలో పరిశ్రమల శాఖ మంత్రి ఉన్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయని, మంత్రులు ఎక్స్‌గ్రేషియాలు చెల్లిస్తూ కంటి తుడుపు చర్యగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం వారి పనితీరుపై నిర్లక్ష్యం కనపడుతుందని తీవ్రంగా విమర్శించారు.

## ఇసుక రీచ్ వివాదం జేసీ అరెస్టు

అనంతపురం, ఫిబ్రవరి 9, (న్యూస పల్స్)వైసీపీ ప్రభుత్వంపై తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. అనంతపురం జిల్లాలోని పెద్దపప్పూరు మండలం పరిధిలోని పెన్నా నదిలో ఇసుక రీచ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. ఇసుక రీచ్ నుంచి బయటికి వస్తున్న లారీలు, టిప్పర్లను జేసీ అడ్డుకున్నారు. పెద్దపప్పూరులో ఇసుకరీచ్‌ను బంద్ చేసే వరకు వదిలే ప్రసక్తి లేదని జేసీ ప్రభాకర్ భీష్మించుకు కూర్చున్నారు. అధికారులు నిబంధనలు పాటించకుండా అధికార పార్టీ నేతలకు కాసులు వర్షం కురిపించేలాగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇసుక తరలింపుకు సంబంధించిన అనుమతులు చూపే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదంటూ రోడ్డుపై కూర్చున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని జేసీ ప్రభాకర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నేతలు ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక యథేచ్ఛగా తరలిస్తున్నా జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. ఇంత మొత్తంలో తవ్వకాలకు అనుమతులు ఉంటే చూపాలని, లేదంటే బాధ్యులపై కేసు పెట్టాలని ప్లకార్డులు ప్రదర్శించారు. పోలీసులు ఇసుక రీచ్ వద్దకు చేరుకుని నిరసన విరమించుకోవాలని సూచించినా పట్టించుకోలేదు. మైనింగ్ అధికారులు వచ్చి సమాధానం చెప్పాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. జేసీ ప్రభాకర్‌ను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## కడప జిల్లా టీడీపీ పదవికి పోటీ

కడప, ఫిబ్రవరి 9, కడప పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే ఎం. లింగారెడ్డి ఉన్నారు. వచ్చే మార్చి నాటికి ఆయన జిల్లా అధ్యక్ష పదవి చేపట్టి రెండేళ్లు పూర్తవుతుంది. 2024లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో పార్టీ జిల్లా పగ్గాలు మరొకరికి ఇవ్వాలనే ఆలోచనలో టీడీపీ అధిష్ఠానం ఉందట. అయితే ఎవరిని ఆ హాట్ సీటులో కూర్చోబెట్టాలో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారట. నియోజకవర్గాల వారీగా ఇంఛార్జుల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన సమయంలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయినట్టు సమాచారం. కడప జిల్లా టీడీపీ చీఫ్ అయ్యేందుకు పలువురు నాయకులు బలంగా లాబీయింగ్ చేస్తున్నారట. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్న ఆర్. శ్రీనివాసులరెడ్డి కడప జిల్లా పార్టీ పగ్గాలు చేపట్టేందుకు ఆసక్తితో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఆయనే కడప ఎంపీగా పోటీ చేస్తారని అనుకుంటున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాలో శ్రీనివాసుల రెడ్డే చక్రం తిప్పారు. 2019 ఎన్నికల తర్వాత పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా జిల్లా అధ్యక్షులు వచ్చారు. ఆ విధంగా కడప జిల్లా టీడీపీ అధ్యక్ష బాధ్యతలు లింగారెడ్డి చేతికి వచ్చాయి. అయితే పార్టీకి లింగారెడ్డి ఏమీ చేయలేదని స్వపక్షంలోని ఆయన వైరివర్గం విమర్శ. ఆర్. శ్రీనివాసులరెడ్డి ఆసక్తితో ఉన్నా.. ఆయన పేరును ఎందుకు ఖరారు చేయడం లేదన్నది తెలుగు తమ్ముళ్ల ప్రశ్న.పార్టీ పదవి కోసం ఎమ్మెల్సీ బీటెక్ రవి కూడా పోటీ పడుతున్నారట. ప్రస్తుతం పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు బీటెక్ రవి. గతంలోనూ జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి రేస్‌లో రవి పేరు వినిపించింది. ఏ కారణాలవల్లో అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు బీటెక్ రవి పేరు మరోసారి చర్చల్లో నలుగుతోంది. ఇటీవల పులివెందుల ఇంఛార్జ్ హోదాలో టీడీపీ పెద్దలతో రవి భేటీ అయ్యారు. ఆ సమావేశంలోనే తనకు జిల్లా పార్టీ పగ్గాలు ఇవ్వాలని ఆయన కోరినట్టు ప్రచారం జరుగుతోంది. పులివెందుల టికెట్ ఎవరికి ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని.. జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే చాలని రవి చెప్పారట. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోను తనకు అనుకూలంగా వర్గాలను తయారు చేసుకుని బీటెక్ రవి అడుగులు వేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఆర్. శ్రీనివాసులరెడ్డికి దూరంగా ఉన్న టీడీపీ నేతలు, కేడర్ రవితో టచ్‌లోకి వెళ్తోందట. ఈ క్రమంలో పోటాపోటీగా పార్టీ పెద్దలకు ఫిర్యాదులు వెళ్తున్నాయట. ప్రస్తుతం ఈ విషయంలో వాసు, రవి ప్రయత్నాలు టీడీపీ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. అయితే పార్టీ పదవుల విషయంలో ఈ స్థాయిలో నాయకులు తెరవెనుక వేస్తున్న ఎత్తుగడలే తెలుగు తమ్ముళ్లను ఆశ్చర్య పరుస్తున్నాయట. మరి.. అధిష్ఠానం ఈ ఇద్దరిలో ఒకరికి పట్టం కడుతుందో లేక కొత్త వారిని ఎంపిక చేస్తుందో కాలమే చెప్పాలి.

## ఆకతాయి దుశ్చర్య

విశాఖపట్టణం, ఫిబ్రవరి 9, ఆకతాయి దుశ్చర్య.. భర్తని వదిలెయ్ నాతో వచ్చెయ్.. కట్ చేస్తే..రిసింహాచలంలో ఓ ఆకతాయి దుశ్చర్యకు పాల్పడ్డాడు. రాత్రి సమయంలో ఓ మహిళపై దాడి చేసి, ఆపై ప్రేమిస్తున్నానంటూ డ్రామాలాడాడు. భర్తని వదిలేసి తనతో వచ్చేయాల్సిందిగా కోరాడు. అవసరమైతే భర్తను కూడా చంపించేస్తానంటూ పేర్కొన్నాడు. చివరికి ఆమె ఆ ఆకతాయి నుంచి తప్పించుకుని, పోలీసుల్ని ఆశ్రయించింది. ఆ వివరాల్లోకి వెళ్తే.. సింహాచలంలో ఉంటున్న ఓ వివాహితపై కరోతి చంద్రశేఖర్ అనే ఆకతాయి కొంతకాలం నుంచి కన్నేశాడు. ఆమె అందానికి దాసోహమైన అతగాడు.. ఎలాగైనా ఆమెని తనని సొంతం చేసుకోవాలని అనుకున్నాడు. అయితే.. ఆమె మాట్లాడ్డానికి సరైన అవకాశం దొరకలేదు. అందుకోసం వేచి చూసిన అతనికి.. ఆ అవకాశం రానే వచ్చింది. బుధవారం రాత్రి ఆమె ఒంటరిగా ఇంటికి వెళ్లడాన్ని అతడు గమనించాడు.అదే అదునుగా భావించి, మొదట ఆ వివాహితపై చాకుతో దాడి చేశాడు చంద్రశేఖర్. ఈ ఘటనలో ఆమె చేతికి తీవ్ర గాయమైంది. ఆ వెంటనే అతడు నిన్ను ప్రేమిస్తున్నానంటూ ఆ మహిళకు షాకిచ్చాడు. నీ భర్తని వదిలి నాతో వచ్చేయమని కోరాడు. నువ్వంటే పడి చస్తానని చెప్పాడు. అవసరమైతే నీ భర్తని చంపించేస్తానని, తన వద్ద ఒక గ్యాంగ్ ఉందని బెదిరించాడు. ఎలాగోలా అతని చెర నుంచి తప్పించుకున్న మహిళ.. వెంటనే కుటుంబసభ్యులతో కలిపి పోలీసుల్ని ఆశ్రయించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఘటనలో గాయపడిన ఆ వివాహితకు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. చేతిపై గాయాలకు 6 కుట్లు వేశారు. అటు.. చంద్రశేఖర్ గురించి ఆరా తీయగా, అతడు చెన్నైలో ఉద్యోగం చేస్తున్నట్టు తేలింది.

## ఈ డబ్ల్యూఎస్ కోటా క్రింద కాపులు?

అమరావతి ఫిబ్రవరి 9 ఉభయ గోదావరి జిల్లాలు సహా .. రాష్ట్రంలో 15 శాతంగా ఉన్న కాపు సామాజిక వర్గానికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ మరోసారి తెరమీదికి వచ్చింది. గత ఎన్నికలకు ముందు.. సీఎంజగన్ ఈ పని తాను చేయలేనని.. ఇది న్యాయ స్తానాలు.. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని తేల్చి చెప్పారు. అయితే.. దీనికి కొన్నాళ్ల కిందటే కేంద్రం ఇటు న్యాయస్థానం కూడా తేల్చి చెప్పాయి. కేంద్రం కల్పించిన ఈ డబ్ల్యూఎస్ కోటా 10 శాతంలో ఎవరు ఎలా అయినా చేసుకోవచ్చని పేర్కొన్నాయి.దీంతో ఈ డబ్ల్యూ ఎస్ కోటా విషయంలో రాష్ట్రాలకే ఇష్టాన్ని వదిలేసినట్టు అయింది. ఇక ఇప్పటికే ఏపీలో గత చంద్రబాబు ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్ను కాపులకు కేటాయించింది. అయితే.. కేంద్రం అనుమ తించకపోవడం.. కేసులు పడడంతో అది అమలు కాలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిని వైసీపీ దీనిని అసలు పక్కన పడేసింది. అయితే.. ఇప్పుడు మరోసారి మాజీ ఎంపీ హరిరామజోగయ్య .. దీనిపై న్యాయ పోరాటానికి దిగారు.ఇది అనేక చిక్కులతో ఉన్నందున.. ఈ పిటిషన్పై ఇప్పటికిప్పుడు.. నిర్ణయం వెలువడే పరిస్థితి లేదు. ఎందుకంటే.. బీసీలు లేదా.. ఇతర అగ్రవర్ణాల వారు కూడా.. ఈ పిటిషన్పైఇంప్లీడ్ అయితే.. విచారణ సహా.. రిజర్వేషన్ ప్రక్రియ మొత్తం.. తేలేందుకు కొన్నేళ్లు పడుతుంది. అయితే.. ఈ వ్యవహారంలో కీలక మైన అంశం.. ఎన్నికలకుముందు ఇది ఏమేరకు ప్రభావితం చూపుతుందనేదే! ఇప్పటి వరకు చూసుకుంటే.. గత ప్రభుత్వంలో తాము 5శాతం కల్పించామని టీడీపీ చెప్పుకోలేక పోతోంది.ఎందుకంటే.. చేసింది మంచి పనే అయినప్పటికీ.. కేవలం సమాజంలో కాపులు మాత్రమే పేదలుగా లేరనేది.. ఇతర అగ్రవర్ణాలైన రెడ్డి బ్రాహ్మణ కమ్మ ముస్లిం వంటివారి వాదనగా ఉంది. సో.. వీరి ఓట్లు తమకు దక్కకుండా పోయే ప్రమాదం ఉందని చేసింది కూడా చెప్పుకోలేక పోతున్న పరిస్థితి. ఇక వైసీపీ ఎలానూ మౌనంగానే ఉండనుంది. ఇక మిగిలింది.. జనసేన. తాము అధికారంలోకి వస్తే.. లేదా.. తమ మిత్ర పక్షం అధికారంలోకివస్తే.. మేం 5 శాతం ఇప్పిస్తాం అని.. ఆ పార్టీ కూడా చెప్పడం లేదు. వెరసి మొత్తంగా.. రిజర్వేషన్ అంశం టీకప్పులో తుఫాను మాదిరిగా తేలిపోవడం ఖాయమని అంటున్నారు పరిశీలకులు.

## నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



నంద్యాల – నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారు. గురువారం నాడు నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతన భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామాన్ గారు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి గారు,జాయింట్ కలెక్టర్ టి నిశాంతి గారి ఆధ్వర్యంలో పోలీస్ కార్యాలయం నందు 65 లక్షల వ్యయంతో ఏ ఆర్ భవన నిర్మాణ సముదాయము మరియు పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేయడానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. వీలైనంత తొందరగా భవన నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత భవన నిర్మాణ అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారితో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి గారు, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ ,నంద్యాల టౌన్ డిఎస్పి సి. మహేశ్వర్ రెడ్డి ,నంద్యాల ఏ ఆర్ డి.ఎస్.పి సంకురయ్య , నంద్యాల సబ్ డివిజన్ సిఐలు ఆర్ ఐ లు ఎస్సై లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సదస్సు

నంద్యాల :-. నంద్యాల మున్సిపల్ కార్యాలయం లో ఛైర్ పర్సన్ మహాబున్నిసా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. మరియు శానిటేషన్ విభాగం అధికారులతో గురువారం నాడు మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ప్లాస్టిక్ వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. కావున తప్ప కుండా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం విధించాలని సెంటర్ గవర్నమెంట్ పాలసీ అని దీనికి అందరూ సహకరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ విషయం పై ప్రజలకు అవగాహన కోసం తొందరలో నంద్యాల పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు లక్ష్మి నారాయణ. వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. .

# బద్వేల్ రాజకీయాల్లో వేగం పెంచిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ





బద్వేలు, తండ్రి దివంగత మాజీమంత్రి వీరారెడ్డి రాజకీయ వరసత్వాన్ని పునికి పుచ్చుకున్న బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గం రాజకీయాల్లో వేగం పెంచారు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పట్టు సాధిస్తున్నారు ఆమె కుమారుడు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి అమ్మకు పూర్తి మద్దతుగా ఉన్నారు ఇప్పటికే ఇద్దరు నాయకులు ఏడు మండలాల్లో విస్తృత పర్యటనలు చేసి పార్టీ నాయకులను కార్యకర్తలకు కొత్త ఊపిరి పోస్తున్నారు విజయమ్మ రితేష్ కుమార్ రెడ్డిలు ఇస్తున్న ప్రోత్సాహంతో నాయకులు కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ఉన్నారు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బద్వేలు స్థానంలో విజయం సాధించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కానుకగా ఇవ్వాలని గట్టి పట్టుదలతో విజయమ్మ ఉన్నారు అందుకు తగ్గట్లుగానే నాయకులు కార్యకర్తలు ఉండడం గమనార్హం ప్రతి మండలంలో తెలుగుదేశం పార్టీకి పటిష్టమైన నాయకులు కార్యకర్తలు ఎప్పటినుంచో ఉన్నారు ఇప్పుడు వీరంతా వచ్చే ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు ప్రజలను కలుసుకోవడం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకతను చెప్పడం ఇప్పుడు వీరి చేస్తున్నారుబద్వేలు అసెంబ్లీ స్థానాన్ని గెలిచి చంద్రబాబు లోకేష్ లకు కానుకగా ఇస్తాంబద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం బలంగా ఉంది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు స్థానాన్ని గెలిచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు కానుకగా ఇస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పటినుంచి ధీమా కనబరుస్తున్నారు ఈసారి బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని పూర్తి నమ్మకాన్ని కనపరిచారు2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి కాయంవైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారుఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని పార్టీ నాయకులు అంటున్నారు వైకాపా మూడున్నర సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని వారు చెబుతున్నారు బద్వేలు నియోజవర్గంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వేగం చూస్తుంటే గతంలో కంటే భిన్నంగా ఉ ందని తెలుగుదేశం పార్టీ నాయకులు పదేపదే అంటున్నారు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు వారు ఆరోపణలు చేస్తున్నారు సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని వారు

### వచ్చే ఎన్నికలలో బద్వేల్ అసెంబ్లీ స్థానంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం పార్టీ నాయకులు కార్యకర్తల ధీమా

ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు నిరుద్యోగులకు భృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని దేశం పార్టీ నాయకులు గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని వారు గుర్తు చేశారు గత మూడేళ్లలో ఏ ఒక్కరికి ఈ పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలుగుదేశం నాయకులు ఆరోపిస్తున్నారు రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని వారు గుర్తు చేశారు రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉదాహరించారు నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు ఆరోపించారు సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు వారు గుర్తు చేశారు అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసిగించింది ఉన్నారని తెలిపారు క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలుగుదేశం నాయకులు అంటున్నారు బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 70 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉ న్నప్పటికీ అటు ఇటు వెళ్లారు కానీ ఇప్పుడు పట్టణంలో పూర్తిగా పూర్వ పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి ఆ పార్టీకి పెద్ద ప్లస్ గా మారింది ఒక ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు ఇదే విషయాన్ని వారు గుర్తు చేశారు ఈసారి జరిగే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పూర్తి ధీమా కనపరిచారు విజయమ్మ మరింత పట్టుదలగాముందుకు వెళితే బద్వేలు అసెంబ్లీ స్థానంలో తెలుగుదేశం పార్టీకి ఎదురు ఉండదని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూర్తి ధీమా కనబడుతున్నారు దివంగత మంత్రి వీరారెడ్డి రాజకీయ భీష్ముడుగా పేరు తెచ్చుకున్నారు అదే బాటలో విజయమ్మ ఆమె కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి నడవవలసిన అవసరం ప్రస్తుత రాజకీయాలకు ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు

## టీటీడీ విద్యా సంస్థల్లో ఉత్తమ ఫలితాల సాధనకు సమష్టి కృషి

### జేఈవో శ్రీమతి సదా భార్గవి

తిరుపతి, ఫిబ్రవరి 09 టీటీడీ విద్యా సంస్థల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సమష్టి కృషి చేయాలని జేఈవో శ్రీమతి సదా భార్గవి పిలుపునిచ్చారు. తిరుపతి లోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో గురువారం టీటీడీ విద్యాసంస్థల పై ఆమె సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా శ్రీమతి సదా భార్గవి మాట్లాడుతూ, టీటీడీ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు కృషియాలని ఆదేశించారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలు ఇతర విద్యా సంస్థల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని చెప్పారు. తద్వారా విద్యార్థుల నుంచి మరింత ఉత్తమ ఫలితాలు ఆశించవచ్చునని ఆమె అధికారులకు సూచించారు.జియో సహకారంతో రూపొందించిన విద్యార్థుల సాఫ్ట్వేర్ అన్ని విద్యాసంస్థల్లో అమలు చేయాలని, ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్లు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు. ఇందుకోసం పాఠశాలలు, కళాశాలవారీగా చదువులో వెనుకబడిన వారిని గుర్తించి, వారి ఉన్నతికి తీసుకోబోతున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని డీఈవో ను ఆదేశించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇక మూడు నెలలే సమయం ఉన్నప్పటికీ, విద్యార్థులకు మోటివేషన్, పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు నిర్వహించాలన్నారు. ఇందుకోసం నిష్ణాతులైన శిక్షకులను ఉ పయోగించుకోవాలని జేఈవో చెప్పారు. శిల్పకళాశాలలో ఏడాదికి కనీసం మూడు సార్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థుల నైపుణ్యం మరింత మెరుగు పరచడానికి ఊతమిచ్చినట్లు అవుతుందని ఆమె అన్నారు. అలాగే తంజావూరు సరస్వతి మహల్ లైబ్రరీలోని పుస్తకాలుతెప్పించి వాటిని తెలుగులోకి అనువాదం చేసి బోధించడం ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. శిల్ప కళాశాల కాంపౌండ్ వాల్, ఆర్చి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# నందమూరి అందగాడితో చందమామ మాస్ సాంగ్..!



నటసింహం నందమూరి బాలకృష్ణ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం ఎన్బీకే108. అయితే ఈ వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా గురించి బాలయ్య ఫ్యాన్స్ చాలా ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో బాలయ్య బాబు సరసన కాజల్ తో పాటు శ్రీలీల కూడా కనిపించబోతున్నట్లు సమాచారం. అయితే బాలకృష్ణ 108వ చిత్రం కావడంతో.. దీనికి ఎన్బీకే 108 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. గతేడాది డిసెంబర్ నెలలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ షెడ్యూల్ కూడా పూర్తి అయింది. షైన్ స్క్రీన్ పతాకంపై హరీష్ పెద్ది సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రంలో నటుడు శరత్ కుమార్ కూడా ఉన్నారట. అయితే మాస్ ప్రేక్షకులను అలరించేందుకు బాలయ్య బాబును సరికొత్తగా చూపించేందుకు అనిల్ రావుపూడి చాలా కష్టపడుతున్నారట. ఈ క్రమంలోనే స్టార్ హీరోయిన్ కాజల్ తో ఓ మాస్ సాంగ్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో బాలయ్య బాబుతో చందమామ చిందులు వేయబోతుంది. అలాగే మరో లవ్లీ మెలోడీ సాంగ్ లో కూడా వీరిద్దరూ కనిపించబోతున్నట్లు సమాచారం. అలాగే ఈ సినిమాలో మరో హీరోయిన్

శ్రీలీలతో కూడా మరో మాస్ సాంగ్ ఉందట. అందులో బాలయ్య బాబు సరసన ఈ హాట్ బ్యూటీ డ్యాన్స్ చేయబోతుందట. ఈ విషయం తెలిసనప్పటి నుంచి బాలయ్య బాబు ఫ్యాన్స్ అంతా తెగ ఖుషీ అవుతున్నారు. మాస్ డ్యాన్స్ లు మాస్ మాస్ పెర్ఫార్మెన్స్ కు కేరాఫ్ అడ్రస్ గా కనిపించే బాలకృష్ణ ప్రతీ సినిమాలో ఇలాంటి పాటలు ఉండాలని కోరుకుంటారు. అలాంటి మాస్ పాటలు ఈ సినిమాలో రెండు ఉండడంతో తెగ ఎక్సైట్ అయిపోతున్నారు. అయితే ఈ చిత్రంలో మరో హీరోయిన్ అంజలి కూడా కనిపించబోతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఆమె విలన్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నట్లు సమాచారం.. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇంతకు ముందు డిక్టేటర్ చిత్రానికి ఆయన సంగీతం అందించినా... అఖండతో భారీ విజయం సాధించారు. బాలకృష్ణ తమన్ కలయికలో అఖండ వీర సింహారెడ్డి.. ఇప్పుడీ సినిమా వస్తుండడంతో ఖచ్చితంగా హ్యాట్రిక్ హిట్ కొడతారని అంతా భావిస్తున్నారు.


# ఇకపై సమంత అక్కడే వుండబోతోందా?



గత కొంత కాలంగా సమంత తీవ్ర అనారోగ్య కారణాలతో సతమతమవుతూ వస్తోంది. తాను మయోసైటీస్ అనే వ్యాధితో బాధపడుతున్నానని తన ఆరోగ్యం ఏమంతగా సహకరించడం లేదంటూ 'యశోద' మూవీకి డబ్బింగ్ చెబుతున్న ఓ ఫొటోని అభిమానులతో పంచుకుంది. ఆ ఫొటోలో సామ్ తన చేతికి సెలెన్ బాటిల్ వుండటం.. సామ్ మయోసైటీస్ వ్యాధితో బాధపడుతున్నానని ప్రకటించడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. అప్పటి నుంచి షూటింగ్ లకు దూరంగా వుంటూ వస్తోంది.గత కొన్ని నెలలుగా కేవలం ట్రీట్మెంట్ పైనే దృష్టి పెట్టిన సమంత ఇప్పుడిప్పుడే తను కమిట్ అయిన ప్రాజెక్ట్ లపై దృష్టి సారిస్తోంది. మయోసైటీస్ నుంచి కోలుకున్న సమంత ముంబైలో ప్రత్యక్షం కావడం.. అక్కడ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' మేకర్స్ రాజ్ అండ్ డీకె రూపొందిస్తున్న లేటెస్ట్ వెబ్ సిరీస్ 'సిటాడెల్' ఇండియన్ వెర్షన్ లో నటిస్తోంది. ఇందుకు సంబంధించిన పలు ఆన్ లొకేషన్ ఫొటోలు నెట్టింట వైరల్ కావడంతో విజయ్ దేవరకొండ అభిమానులకు క్షమాపణలు కూడా చెప్పింది.ప్రస్తుతం 'సీటాడెల్ ' వెబ్ సిరీస్ లో నటిస్తున్న సమంత త్వరలో విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషి' మూవీ తాజా షెడ్యూల్ లోనూ పాల్గొనబోతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లని దర్శకుడు శివ నిర్వాణతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వారు సిద్ధం చేస్తున్నారు. ఇదిలా వుంటే సామ్ పై తాజాగా ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇకపై సామ్ ముంబైకి తన మకాంని మారుస్తున్నారని రానున్న రోజుల్లో అక్కడే వుంటూ అత్యధికంగా బాలీవుడ్ ప్రాజెక్ట్ లపైనే దృష్టి పెట్టనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.అంతే కాకుండా ఇందు కోసం అక్కడ ఓ ఖరీదైన అపార్ట్ మెంట్ ని సమంత ఇటీవలే ఖరీదు చేసిందని చెబుతున్నారు. ఓ పోష్ ఏరియాలోని ఓ అపార్ట్ మెంట్ లో సకల సదుపాయాలున్న ట్రిపుల్ బెడ్రూమ్ ని సమంత ఖరీదు చేసిందని ఇందు కోసం ఏకంగా 15 కోట్లు చెల్లించినట్టుగా బాలీవుడ్ సమాచారం. సమంత రీసెంట్ గా సన్ సెట్ ని ఎంజాయ్ చేస్తూ అభిమానులతో సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా పంచుకున్న ఓ ఫొటో ఇందు సాక్ష్యం అని చెబుతున్నారు.అయితే ఈ వార్తలపై సామ్ నుంచి కానీ సామ్ టీమ్ నుంచి కానీ ఎలాంటి స్పందన లేదు. అలాగని సామ్ టీమ్ ఖండించడం లేదు. దీంతో సామ్ ముంబైకి షిఫ్ట్ అవుతోందనే వార్తలకు బలం చేకూరుతోంది.సమంత ఉన్నట్టుండీ ముంబైలో ఖరీదైన అపార్ట్ మెంట్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ని కొనుగోలు చేయడానికి ప్రధాన కారణం బాలీవుడ్ లో అత్యధిక సినిమాల్లో నటించాలని అందుకు అందుబాటుల వుండాలనే అక్కడ ఖరీదైన ట్రిపుల్ బెడ్ రూమ్ ని ఖరీదు చేసిందనే కామెంట్ లు వినిపిస్తున్నాయి.

# రొటీన్ గా వుండొద్దనే ఆ టైటిల్ పెట్టారట!

గత కొంత కాలంగా ప్రేక్షకులు పోస్టర్ టైటిల్ చూసే స్టోరీ చెప్పేస్తున్నారు. దీంతో మేకర్స్ ప్రేక్షకులు గెస్ చేయని విధంగా సినిమా టైటిల్ పోస్టర్ వుండాలని ప్రతీ విషయంలోనూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక టైటిల్స్ విషయంలో అయితే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ చిత్ర విచిత్రమైన టైటిల్స్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే పంథాలో కల్యాణ్ రామ్ నటించిన 'అమిగోస్' టీమ్ వ్యవహరించింది.'బింబిసార' సూపర్ హిట్ తరువాత నందమూరి కల్యాణ్ రామ్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'అమిగోస్'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో




నిర్మించారు. రాజేంద్ర రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా ఫిబ్రవరి 10న భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేశారు. మరీ ముఖ్యంగా ఈ మూవీ టైటిల్ కొత్తగా వుందని అంతా కామెంట్ లు చేస్తున్నారు.ఫస్ట్ టైటిల్ ని ప్రకటించిన సందర్భంలో అంతా 'అమిగోస్' అంటే ఏంటీ?.. ఇలాంటి టైటిల్ పెట్టారేంటీ? అని అనుకున్నారంతా. అమిగోస్ అంటే ఏంటని గూగుల్ లో సెర్చ్ చేయడం మొదలు పెట్టారు. ఫైనల్ గా అమిగోస్ అంటే ఫ్రెంచ్ భాషలో 'స్నేహితులు అని అర్థం అని తెలియడంతో సినిమాపై ఆసక్తి పెరగడం మొదలైంది. చాలా మందికి ఈ టైటిల్ అర్థం తెలియదు. ఇలాంటి అర్థం తెలియని టైటిల్ ని టీమ్ ఎందుకు పెట్టాల్సింది? అనే కామెంట్ లు వినిపించాయి.అయితే తాజాగా ఈ కామెంట్ లపై హీరో కల్యాణ్ రామ్ స్పందించారు. ఈ సినిమాకు స్నేహితులు.. ముగ్గురు స్నేహితులు అంటూ రొటిన్ టైటిల్ పెట్టాలని అనుకోలేదు. స్నేహితులు ఫ్రెండ్స్ అనే పదాలకు ఇతర భాషల్లో ఇంకా ఎలాంటి పదాలు వున్నాయో వెతికాం. అప్పుడు అమిగోస్ అనే పేరు గుర్తొచ్చింది. దర్శకుడు శేఖర్ కమ్ముల బ్యానర్ పేరు అమిగోస్ క్రియేషన్స్.. అమిగోస్ అనే టైటిల్ పెడితే కొత్తగా వుంటుంది పైగా క్యాచీగా వుంటుందని భావించాం.టైటిల్ కొత్తగా వుండాలనే ఆ టైటిల్ పెట్టాం. అమిగోస్ అంటే ముందు పెద్దగా ఎవరికీ అర్థం కాకపోవచ్చు. కానీ ఆ తరువాత దాని గురించి తెలిసి అర్థం చేసుకున్నారు.

# భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా తొలి టెస్టు అప్డేట్స్

తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా 6 ఓవర్లు ముగిసే సరికి వికెట్ నష్టపోకుండా 27 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(26), కేఎల్ రాహుల్(1) బ్యాటింగ్ చేస్తున్నారు. 177 పరుగులకు ఆలౌట్ అయిన ఆస్ట్రేలియాభారత బౌలర్ల ధాటికి 177 పరుగులకే ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ముగిసింది. 63.5 ఓవర్లలో కంగారూల కథ ముగించారు టీమిండియా బౌలర్లు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో మార్నస్ లబుషేన్ 49 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. స్మిత్ 37, హ్యాండ్స్‌కోంబ్ 31, అలెక్స్ క్యారీ 36 పరుగులు చేశారు. ఇక టీమిండియా బౌలర్లలో అత్యధికంగా జడేజా 5 వికెట్లు తీయగా.. అశ్విన్ మూడు వికెట్లు పడగొట్టాడు. పేసర్లు సిరాజ్, షమీ చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. 62.3: తొమ్మిదో వికెట్ కోల్పోయిన ఆసీస్‌జడేజా బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగిన హ్యాండ్స్‌కోంబ్(31)టీ బ్రేక్ సమయానికి (60 ఓవర్లలో) ఆస్ట్రేలియా స్కోరు–174/8హ్యాండ్స్‌కోంబ్, నాథన్ లియోన్ క్రీజులో ఉన్నారు. 58.5: ఎనిమిదో వికెట్ కోల్పోయిన ఆస్ట్రేలియాజడేజా బౌలింగ్‌లో టాడ్ మర్ఫీ(0) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కెప్టెన్ అవుట్57.3: కమిన్స్ రూపంలో ఏడో వికెట్ కోల్పోయిన ఆస్ట్రేలియా.. అశ్విన్ బౌలింగ్లో కోహ్లికి క్యాచ్ ఇచ్చి కమిన్స్(6) అవుటయ్యాడు. 54 ఓవర్లలో ఆసీస్ స్కోరు– 168/653.1: ఆరో వికెట్ కోల్పోయిన ఆసీస్‌ఆస్ట్రేలియాతో నాగ్‌పూర్ టెస్టులో టీమిండియా స్పిన్నర్ అశ్విన్ తన తొలి వికెట్ తీశాడు. ప్రమాదకరంగా మారుతున్న ఆసీస్ బ్యాటర్ అలెక్స్ క్యారీ(33 బంతుల్లో 36 పరుగులు)ని బౌల్డ్ చేసి బ్రేక్ ఇచ్చాడు. హ్యాండ్స్‌కోంబ్, కమిన్స్ క్రీజులో ఉన్నారు. నిలకడగా ఆడుతున్న క్యారీ(21), హ్యాండ్స్‌కోంబ్(20)50 ఓవర్లలో ఆస్ట్రేలియా స్కోరు– 144–545 ఓవర్లు ముగిసే సరికి ఆసీస్ స్కోరు– 120/5స్మిత్ అవుట్1.6: చాలా రోజుల తర్వాత పునరాగమనం చేసి రవీంద్ర జడేజా ఆసీస్‌తో తొలి టెస్టులో అదరగొడుతున్నాడు. లబుషేన్, రెన్షాలను పెవిలియన్‌కు పంపిన జడ్డూ.. అదే జోరులో ఆసీస్ కీలక బ్యాటర్ స్మిత్‌ను బౌల్డ్ చేశాడు. దీంతో ఆస్ట్రేలియా ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయింది. అలెక్స్ క్యారీ, హ్యాండ్స్‌కోంబ్ క్రీజులో ఉన్నారు. 41 ఓవర్లలో ఆసీస్ స్కోరు: 105–4స్మిత్, హ్యాండ్స్‌కోంబ్ క్రీజులో ఉన్నారు. నాలుగో వికెట్ కోల్పోయిన ఆసీస్35.6: లబుషేన్ స్థానంలో క్రీజులోకి వచ్చిన రెన్షాను జడేజా ఎల్బీడబ్ల్యూ చేశాడు.?మూడో వికెట్ డౌన్35.5: నిలకడగా ఆడుతున్న లబుషేన్‌ను అవుట్ చేసి టీమిండియాకు మూడో వికెట్ అందించాడు రవీంద్ర జడేజా.?లంచ్ బ్రేక్ సమయానికి ఆస్ట్రేలియా 2 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. స్మిత్19 పరుగులతో క్రీజులో ఉండగా.. లబుషేన్ అర్ధ శతకం (47) దిశగా పయనిస్తున్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190